

ఈ దేశ సౌభాగ్యమంతా
యువజనుల చేతుల్లోనే ఉంది
- సర్దార్ వల్లభాయ్ పటేల్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.
మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 159 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (13-08-2023) | పేజీలు : 8

# ఆంధ్రా వీరప్పన్.. జగన్..!

- అధికారులు, వాలంటీర్లతో తప్పులు చేయించి.. లబ్ధి తను పొందుతారు
- ముఖ్యమంత్రికి డబ్బు సంపాదన వ్యసనం దాటి.. పిచ్చిగా మారింది.
- పాలించమని అధికారం ఇస్తే పీడిస్తున్నారు.
- అధికారులారా... మిమ్మల్ని అన్నా, అక్క అని పిలిస్తే మురిసిపోకండి
- దాని వెనుక జగన్ మైండ్ గేమ్ దాగి ఉంటుంది
- జగన్ నాయకుడు కాదు వ్యాపారి
- ఉత్తరాంధ్రను పూర్తిగా నాశనం చేసే ప్లాన్ చేస్తున్నారు.
- ఆంధ్రా యూనివర్సిటీని వైసీపీ కార్యాలయం చేశారు.
- జనసేన పాలనలో ఆంధ్రా యూనివర్సిటీని ప్రక్షాళన చేస్తాం
- విశాఖపట్నం వారాహి విజయయాత్ర సభలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**విశాఖపట్నం, (జనస్వరం) :** 'జగన్ అనే వ్యక్తి నాయకుడు కాదు... అతనో వ్యాపారి మాత్రమే. కమీషన్లు తీసుకొనే తరహా. ఎవరైనా పరిశ్రమ స్థాపించాలని వస్తే ఎంత మందికి ఉపాధి కల్పిస్తారు అని జగన్ అడగడు.. నాకేంటి అంటాడు. 30 శాతం ఇస్తావా 40 శాతం ఇస్తావా అని వాటాలు, కమీషన్లు అడిగే వ్యాపారి అతను' అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. గురువారం రాత్రి విశాఖపట్నం జగదాంబ జంక్షన్లో వారాహి విజయ యాత్ర సభను నిర్వహించారు. పోలీసులు పలు ఆంక్షలు విధించి, జనసేన శ్రేణులను, ప్రజలను సభా స్థలికి రాకుండా అడ్డుకున్నా అశేష సంఖ్యలో జనం హాజరై పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని ఆసాంతం విన్నారు. వారాహి నుంచి పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ "గతంలో గంధపు చెక్కల దొంగ వీరప్పన్ ఉండేవాడు. గంధపు చెట్లను నరికించేందుకు కూలీలను సిద్ధం చేసుకొని, వారితో చెట్లను కొట్టించేవాడు. తను మాత్రంపై నుంచి అంతా పర్యవేక్షించేవాడు. వీరప్పన్ మాదిరిగా జగన్ తయారయ్యాడు. తప్పులను అధికారులతో, వాలంటీర్లతో, అనుచరులతో చేయిస్తూ పైన తన లబ్ధి పొందుతాడు. ఇదో జగన్ మార్కు పద్ధతి విధానం. జగన్‌కి డబ్బు సంపాదన అనేది ఒక పిచ్చి. ఓ మనిషికి డబ్బు అనేది మొదట ఆశ. బాగా సంపాదించాలి.. కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. సాధ్యమైనంత పొదుపు చేసి, భవిష్యత్తు తరాలకు ఉంచాలి అనుకుంటారు. అది తర్వాత అలవాటుగా మారుతుంది. డబ్బు సంపాదించడం అలవాటుగా మారితే డబ్బు సంపాదించడమే వ్యాపకం అయిపోతుంది. అదే జీవితంగా మారుతుంది.. ఆ స్టేజీ కూడా దాటి డబ్బు సంపాదించడం వ్యసనంగా కింద మారితే మాత్రం ప్రమాదకరం. డబ్బు సంపాదన కోసం ఇతరుల్ని పీడించడం, వేధించడం మొదలు అవుతుంది. డబ్బు వస్తుంది అంటే దేనికైనా తెగించడానికి సిద్ధపడతారు. జగన్ ఈ స్టేజీలన్నీ ఎప్పుడో దాటేశారు. జగన్‌కు డబ్బు అంటే పిచ్చి. విపరీతమైన పిచ్చి. సంపాదించిన దాన్ని ఏం చేసుకుంటారో.. కూడా తెలియని పిచ్చి, కరెన్సీను తాలింపు వేసి అన్నంగా కలుపుకొని తింటాడేమో తెలియదు కానీ.. దాన్ని సంపాదించేందుకు తన, మన అనే బేధం కూడా చూడడు. ఇప్పుడు ఆ పిచ్చే ఆంధ్ర ప్రజలను పట్టి పీడిస్తోంది.

**అన్న.. అక్క అంటూ ముంచేస్తాడు జాగ్రత్త**

జగన్ అన్న, అక్క అనగానే అధికారులు ఉబ్బినబ్బిబ్బవ్వొద్దు. జగన్ ప్రతి పదం వెనుక అక్కడున్న పరిస్థితిని బట్టి అందరినీ అన్న, అక్క అని సంభోదించడం ఓ రకమైన మైండ్ గేమ్. జగన్ అన్న, అక్క అనగానే అధికారులు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తమను అన్న అని పిలిచాడనో, అక్క అని అన్నాడనే ఆనందపడొద్దు. తర్వాత మీ దగ్గరకు



ఓ కీలకమైన ఫైల్ పంపి 'అన్న.. దాన్ని కాస్త సంతకం పెట్టన్నా అంటాడు. ఓ చట్ట వ్యతిరేకమైన పని చేయిస్తూ మనోళ్లదే కాస్త చేసి పెట్టన్నా అంటాడు. అది గమనించండి. జగన్ మాట్లాడే ప్రతి మాట వెనుక అతడి స్వార్థ ప్రయోజనాలు దాగుంటాయి. అతడు కలిపి ప్రతి వరుస వెనుక లోతైన అర్ధాలు ఉంటాయని మర్చిపోకండి. అన్న అని తప్పుడు పనులు చేయించడం, అక్క అని రాజ్యాంగ విరుద్ధమైన చర్యల్లోకి లాగడం జగన్ కు బాగా తెలుసు. గతంలోనూ అతడి బారిన పడిన ఎందరో ఉన్నతాధికారులు జైళ్లకు వెళ్ళి ఇప్పటికీ కేసుల్లో ఉన్నారన్న సంగతిని గుర్తు పెట్టుకోండి. జగన్ కలిపి వరుసల వలలో మాత్రం పడకండి. దీని వల్ల భారీ మూల్యం చెల్లించుకుంటారు.

**వాలంటీర్లలో ప్రమాదకరమైన వ్యక్తులున్నారు.**

వాలంటీర్లు నా సోదరులు, సోదరీమణులు లాంటి వారు. సింహాచలం అప్పన్న సాక్షిగా చెబుతున్నాను.. నాకు వాలంటీర్ల మీద ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదు. ఉన్నత చదువులు చదివి కేవలం రూ.5 వేలకు పని చేస్తున్న వారికి అవసరం అయితే మరో రూ.5 వేలు ఇవ్వాలని భావించేవాడిని తప్ప పొట్ట కొట్టాలని అనుకునేవాడిని కాదు. అయితే జగన్ వాలంటీర్లతో చేయిస్తున్న తప్పుడు పనులు మీదనే నేను మాట్లాడాను. నేటి ఆధునిక కాలంలో వ్యక్తిగత సమాచారం అనేది ఎంత కీలకమో, దాన్ని జగన్ వాలంటీర్ల ద్వారా సేకరించి, దీనికి వాడుతున్నాడనే దానిపైనే నా అభ్యంతరం. వాలంటీర్ల మీద నేను ఎలాంటి సమాచారం లేకుండా మాట్లాడను. కేంద్రం నుంచి వచ్చిన సమాచారం, నివేదికలు ఆధారంగానే మాట్లాడుతాను, పెందుర్తిలో 70 ఏళ్ల వృద్ధురాలిని హత్య చేసి, బంగారు కాజేసిన వాలంటీరు ఒకరైతే... కొయ్యలగూడెంలో చదువురాని మహిళ ఆశాంట్లోని రూ.1.50 లక్షలను ఫోర్జరీ చేసి డబ్బులు కాజేసిన వాలంటీరు మరొకరు. ఇలా రోజుకో వాలంటీరు నేరాలు బయటపడుతున్నాయి.

**తిరుపతి ఎస్పీ ఏం సమాధానం చెబుతారు?**

వాలంటీర్లలో అందరినీ నేను అనను. వారిలో ఉన్న కొందరి వల్ల అందరికి చెడ్డపేరు వస్తోంది. సేకరిస్తున్న సమాచారం సైతం వాలంటీర్లకు ఎటు వెళ్తుందో తెలియడం లేదు. పై నుంచి వచ్చిన ఆదేశాల మేరకు కీలకమైన ఆధార్ సమాచారంతో సహా అన్నీ సేకరిస్తున్నారు. ఇటీవల ప్రజల ఫోన్లకు వచ్చే అత్యంత గోప్యమైన ఓటీపీ నంబర్లను సైతం అడిగే పరిస్థితికి వాలంటీర్లు వెళ్లిపోయారు. చిత్తూరులో ఓ యువకుడు తనకు రేషన్ రాలేదని అడిగిన పాపానికి అతడి ఇంటిని వాలంటీర్లు తగులబెట్టారు. నేను ఇటీవల తిరుపతి ఎస్పీని కలిసేందుకు వెళితే, వాలంటీర్ల మీద అలా ఎలా మాట్లాడతారని ఆయన అడిగారు. మరీ రోజుకో నేరంలో బయటపడుతున్న వాలంటీర్ల గురించి తిరుపతి ఎస్పీ ఏమని సమాధానం చెబుతారు..? జగన్ అనే వ్యక్తి నాయకుడు కాదు ముమ్మాటికీ వ్యాపారి. కమీషన్ ఏజెంట్. ఎవరైనా పారిశ్రామికవేత్త పరిశ్రమ పెట్టాలని రాష్ట్రానికి వస్తే నాకంటే అని అడుగుతాడు. వేలకోట్లు డబ్బులు దోచుకోని ఏం చేసుకుంటావు జగన్ ? డబ్బంతా ఒకరి దగ్గర పేరుకుపోతే ప్రజల్ని బానిసలుగా చూస్తారు. పనిపాట లేకుండా డబ్బు వచ్చి పడితే మనం ఎలా బతకాలో వాడు డిసైడ్ చేస్తాడు. ఇలాంటి వ్యక్తులపై ఒక కన్ను వేయకపోతే మనకు ముద్ద కూడా మిగలనివ్వరు. బొగ్గును ఎంత సర్ఫ్ పెట్టి తోమినా రంగు మారదు. జగన్ కూడా అంతే. ఆయన వేల, లక్షల కోట్లు సంపాదించిన డబ్బు పిచ్చి పోదు. ఇంకోసారి అని ఆయనకు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ఇక ఎవడూ కాపాడలేదు. రూ.60 ఉన్న క్వాటర్ను రూ.160 చేశాడు. మద్యపాన నిషేదం అని చెప్పి మద్యం అమ్మకాలపై రూ.30వేల కోట్లు దోచేశాడు. ఆ డబ్బునే రేపు మీ ఓట్లు కొనడానికి ఉపయోగిస్తాడు. సారా నుంచి వరకు అన్ని ఆయన చేతుల్లోనే ఉన్నాయి. ఈసారి ఆయన అధికారంలోకి వస్తే ఇంటికి మామిడి తోరణాల బదులు జిల్లేడు. తోరణాలు కట్టుకోవాలి.

మిగతాది 4 లో ...

# పోలవరంపై మాట తప్పి మడమ తిప్పిన జగన్

- నిర్వాసితులను నిలువునా ముంచేశారు
- నిన్నటి వరకు నేనే కడతావని కబుర్లు.. నేడు కేంద్రం మీద నెట్టేసే ప్రయత్నం
- ప్రాజెక్ట్ ఎత్తు తగ్గింపుపై ఎందుకు కేంద్రం దగ్గర ఒప్పుకున్నట్లు..?
- ఏపీ బాగుండాలంటే 'క్విట్ జగన్' నినాదం ప్రజల్లోకి వెళ్లాలి
- వాడవాడలా ఆ నినాదంతో కార్యక్రమాలు చేయాలి
- వచ్చే ఎన్నికల్లో గుండాగిరి చేయడానికి వైసీపీ స్కెచ్
- వైసీపీ ప్రభుత్వం అవినీతికి కేరాఫ్
- విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలో భారీ కుంభకోణం చేశారు... రూ.22 వేల కోట్ల అవినీతి
- జనసేన గుంటూరు నగర సర్వసభ్య సమావేశంలో పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



**గుంటూరు, (జనస్వరం) :** 'నిన్న మొన్నటి వరకు పోలవరం కట్టేది నేనే.. నిధులు తెచ్చేది నేనే అని బీరాలు పలికిన ముఖ్యమంత్రి, నిన్న పోలవరం ముంపు నిర్వాసిత ప్రాంతాల పర్యటన సందర్భంగా పోలవరం నిర్మాణ బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద తోసేశారు. పోలవరం కట్టేది కేంద్రమేనని అక్కడ నుంచి డబ్బులు రావాలని చెబుతున్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్ల ఎత్తుకు తగ్గించేందుకు ఒప్పుకున్న జగన్, పునరావాసం, పరిహారం విషయంలోనూ నిర్వాసితులను మోసం చేసేందుకు కొత్త పన్నాగం పన్నారు' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేసిన ఈ ముఖ్యమంత్రి కేంద్రమే డబ్బులు ఇవ్వాలి... మాకు కరెన్సీ ముద్రించే అవకాశం లేదు కదా అంటూ కొత్త కథలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. జగన్ తీరు ఎలా ఉందంటే అవకాశం ఇస్తే ఆయనే కరెన్సీ ప్రింట్ చేసుకొని జె కరెన్సీ అని పెట్టుకొనే వారేమో అని ఎద్దేవా చేశారు. మంగళవారం మధ్యాహ్నం గుంటూరులో పార్టీ నగర కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పునరావాస కాలనీలు నిర్మిస్తామని నిన్న మొన్నటి వరకు చెప్పిన ముఖ్యమంత్రి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని, తాను పోలవరం మొదలు పెట్టి ఉంటే పునరావాసం పూర్తి చేసేవాడిని అం టూ కొత్త మోసానికి తెర తీస్తూ మాయ మాటలు చెబుతున్నారు. కేంద్రం అందించే నిధులకు సరైన లెక్కలు చెప్పడం లేదు. బాధితులకు న్యాయం

మిగతాది 8 లో ...



**ఎడిటోరియల్**

# ధాన్యం సాగు ఢమాల్...!

**- ఏపీలో తగ్గిన విస్తీర్ణం 6 లక్షల ఎకరాల పైనే**
**- ఉత్పత్తిలో తరుగు 7 లక్షల టన్నులు**
**- జగన్ పాలనలో ఇదీ ప్రగతి**

మాది రైతు ప్రభుత్వం.... రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందంటూ సీఎం జగన్ మోహన్ రెడ్డి తరచూ చెబుతూ ఉంటారు. అయితే గడచిన నాలుగేళ్లలో వరి సాగు విస్తీర్ణంతోపాటు, ఉత్పత్తి కూడా దారుణంగా పడిపోయింది. వరి సాగులో ఏటా నష్టాలు వెంటాడటం, ప్రభుత్వం సరైన ప్రోత్సహకాలు, పంట నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు కాడి పడేశారు. అష్టకష్టాలు పడి వరి సాగు చేసినా మద్దతు ధర దక్కడం లేదు. ఒకవేళ ధాన్యం అమ్ముకోగలిగినా సకాలంలో ప్రభుత్వం సొమ్ము చెల్లించకుండా రైతులతో ఆడుకుంటోంది. దీంతో గడచిన నాలుగేళ్లలో రైతులు వరి పంట సాగుకు విరామం ప్రకటించారు. మరోవైపు తెలంగాణలో వరి సాగు, ఉత్పత్తి నాలుగేళ్లలో రెట్టింపైంది. దేశానికి అన్నపూర్ణగా ఉన్న ఏపీ వెనకబడిపోగా, తెలంగాణ రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఎదిగింది.

**తెలంగాణ అలా... ఏపీలో ఇలా**

2019-23 మధ్య కాలంలో తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం, ఉత్పత్తి 50 శాతం పెరిగాయి. 2022-23లో తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి 2.71 కోట్ల టన్నులకు చేరగా, ఏపీలో అది 7 లక్షల టన్నుల దిగుబడి తగ్గి 1.29 కోట్ల టన్నులకే పరిమితం అయింది. నాలుగేళ్లలో వ్యవసాయరంగంలో అద్భుత ఫలితాలు సాధించామని సీఎం జగన్ రెడ్డి చెప్పుకుంటున్నారు. అయితే ధాన్యం దిగుబడులు చూస్తే వాస్తవ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఏపీలో నీటి సదుపాయం పుష్కలంగా ఉన్న డెల్టాలో వరి సాగు ఏటికేడాది తగ్గిపోతోంది. వరదలు, ముంపుతో కోనసీమలో కొందరు రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. ప్రకృతి విపత్తులకుతోడు ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకపోవడం, మద్దతు ధరలో క్వింటాకు రూ.300 కోత వేయడం, సకాలంలో రైతుకు నగదు చెల్లించకపోవడం, కనీసం సకాలంలో గోతాలు ఇవ్వకపోవడం, రైతు నూర్పిడి చేసిన మూడు నెలలకు కూడా ధాన్యం మొత్తం కొనుగోలు చేయకపోవడంతో వరి సాగు రైతులు విసిగిపోయారు. ఎకరా వరి సాగుకు రూ.45000 ఖర్చు అవుతుంటే, రాబడి మాత్రం రూ.36,000 దాటడం లేదు. దీంతో వరి పొలాలు కౌలుకు తీసుకునేందుకు కౌలు రైతులు ముందుకు రావడం లేదు. ఏటా లక్షలాది ఎకరాల్లో రైతులు పంట విరామం పాటించడంతో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. సీఎంగా జగన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసే సమయానికి అంటే 2018-19 నాటికి ఏపీలో ధాన్యం ఉత్పత్తి 1.23 కోట్ల టన్నులుగా ఉంది. ఆ తరవాత ఏడాది అది 1.37 కోట్ల టన్నులకు పెరిగింది. 2022-23 నాటికి 1.29 కోట్లకు తగ్గింది. ఈ సమయంలో తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి 1.78 కోట్ల టన్నుల నుంచి 2.72 కోట్ల టన్నులకు పెరిగింది. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ ప్రభుత్వం దూసుకుపోతోంటే, ఏపీలో మాత్రం పంట విరామంతో రైతులు సాగుకు స్వస్తి చెబుతున్నారు.

**పంట విరామం ఎందుకు ప్రకటించాల్సి వచ్చింది....**

ముఖ్యంగా గోదావరి డెల్టాలో ఖరీఫ్ లో వరి పొలాలు ఏటా నీట మునుగుతున్నాయి. మురుగునీరు బయటకు తీసుకెళ్లే కాలువల పూడికలు తీయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. దీంతో కోనసీమ రైతులు ఖరీఫ్ వరి సాగుకు స్వస్థి చెపుతున్నారు. 2022-23లో పశ్చిమ గోదావరి జిల్లాలో 50 వేల ఎకరాలు, కోనసీమ జిల్లాలో 46 వేలు, ఏలూరు జిల్లాలో 35 వేల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 28 వేలు, వైఎస్ఆర్ జిల్లాలో 12 వేల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. 2020-21లో గోదావరికి మూడు సార్లు వరదలు పోటెత్తాయి. నారుమడి దశలో ఒకసారి, నాట్లు వేశాక మరోసారి, కోత దశలో చివరి సారి వరదలు ముంచెత్తాయి. దీంతో వరి సాగు రైతులు తీవ్రంగా నష్టపోయారు. లక్షల మంది రైతులు తీవ్రంగా నష్టాలను చవిచూశారు. ప్రభుత్వం నామమాత్రంగా పెట్టుబడి రాయితీ, పరిహారంతో సరిపెట్టింది. నాగార్జున సాగర్ కాలువల కింద అయితే ఎకరాకు నాలుగు బస్తాల ధాన్యం కూడా కౌలు ఇచ్చేందుకు కౌలు రైతులు ముందుకు రావడం లేదు. చాలా పొలాలు వరి సాగు చేయకుండా బీళ్లుగా ఉంచుతున్నారు.

**తగ్గిన సాగు విస్తీర్ణం**

వరి సాగు విస్తీర్ణం ఏటికేడాది తగ్గిపోతోంది. 2022-23లో సాధారణ విస్తీర్ణం కన్నా 6.34 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. ఎకరాకు 23.24 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చింది. ఈ లెక్కన 14.58 లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గిపోయింది. వరి సాగు తగ్గితే కూలీలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక ఎకరా వరి సాగు తగ్గితే 45 పని దినాలు కోల్పోవాల్సి ఉంటుంది. పనులు లేక కూలీల వలసలు పెరిగిపోయాయి. రైతులు ఎకరా వరి సాగు చేస్తే కూలీలకు సగటున రూ.18000 చెల్లిస్తుంటారు. వరి సాగు తగ్గిపోవడంతో కూలీలకు పనులు లేక వసలబాట పడుతున్నారు.

**ప్రభుత్వ గణాంకాలే సాక్ష్యం**

2020లో అక్టోబరు నాటికి వర్షాల వల్ల 3.51 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని, 39.27 లక్షల క్వింటాళ్ల ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చింది. అంటే సుమారు రూ.734 కోట్ల విలువైన ఉత్పత్తి తగ్గిపోయింది. 2021 ఖరీఫ్‌లోనూ వర్షాలు వెంటాడాయి. పెద్ద ఎత్తున రైతులకు నష్టం వాటిల్లింది. 2019-20లో ఏపీలో 58,90,000 ఎకరాల్లో వరి సాగు ద్వారా కోటి 37 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించారు. సగటున ఎకరాకు 23.27 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. 2021-22లో ఏపీలో వరిసాగు 60,30,000 ఎకరాలకు పెరిగింది. ఉత్పత్తి మాత్రం కోటి 21 లక్షల టన్నులకు పడిపోయింది. సగటు దిగుబడి కూడా 20.19 క్వింటాళ్లకు తగ్గింది. 2022-23 నాటికి వరి సాగు 55,52,000 ఎకరాలకు తగ్గింది. దిగుబడి కోటి 29 లక్షల టన్నులకు పడిపోయింది. నాలుగేళ్లలో ఏటా వరి సాగు విస్తీర్ణంతోపాటు, ఉత్పత్తి కూడా పడిపోయింది. ప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలే ఇందుకు కారణం.

**దూసుకుపోతున్న తెలంగాణ**

వరి సాగులో తెలంగాణ దూసుకుపోతోంది. 2019-20లో తెలంగాణలో 79,47,403 ఎకరాల్లో వరి సాగైంది. దీని ద్వారా కోటి 78 లక్షల టన్నుల దిగుబడి సాధించారు. సగటు దిగుబడి ఎకరాకు 22.60 క్వింటాళ్లు సాధించారు. 2022-23 నాటికి తెలంగాణలో వరి సాగు 1,18,25,063 ఎకరాలకు పెరిగింది. మొత్తం 2 కోట్ల 71 లక్షల టన్నుల దిగుబడి సాధించారు. సగటు దిగుబడి కూడా 23 క్వింటాళ్లకు పెరిగింది. తెలంగాణలో గడచిన నాలుగేళ్లలో వరి సాగు విస్తీర్ణం, ఉత్పత్తి గణనీయంగా పెరిగాయి.

**మద్దతు ధర దక్కుతోందా?**

కేంద్రం ఏటా ధాన్యానికి మద్దతు ధర పెంచుతోన్నా రైతుకు మాత్రం దక్కడం లేదు. మద్దతు ధర క్వింటాలుకు సాధారణ రకాలకు రూ.2040 చెల్లించాలి, కానీ రైతుకు దక్కుతోంది క్వింటాకు రూ.1700లోపే. గోతాలు, రవాణా ఖర్చుల రూపంలో క్వింటాకు రూ.300 అదనంగా భరిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా, 10 శాతం మందికి కూడా ఇవి దక్కడం లేదు. మద్దతు ధరకు ధాన్యం కొనకుండానే కొనుగోలు చేసినట్టు రికార్డుల్లో చూపుతున్నారు. గతంలో రైతులకు మిల్లర్లు ధాన్యానికి అడ్వాన్సులు చెల్లించేవారు, ప్రస్తుతం ధాన్యం అమ్ముకోడానికి రైతులు నానా అగచాట్లు పడాల్సి వస్తోంది.

**రైతుకు సాయంలో మొండిచేయి**

రైతులకు ఏపీ ప్రభుత్వం మొండి చేయి చూపుతోంది. రైతులకు ధాన్యం ఆరబెట్టుకునే టార్పాలిన్లు రాయితీపై ఇవ్వాలి. కానీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. వర్షాలు వచ్చినప్పుడు రైతులు అద్దె పట్టాల కోసం ఎకరాకు రూ.5 వేలుదాకా ఖర్చు చేయాల్సి వస్తోంది. తడిసిన ధాన్యం కొనుగోలు చేయడం లేదు. ఒక వేళ కొన్నా 30 శాతం మద్దతు ధరలో కోత వేస్తున్నారు. పెట్టుబడి రాయితీ సరిగా దక్కడం లేదు. 2018లో తిత్లీ తుఫానుకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.8 వేలు సాయం అందించారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక రూ.6 వేలు మాత్రమే ఇస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తరవాత వెంటనే సొమ్ము ఇవ్వాలి. ప్రభుత్వం 21 రోజుల్లో ఇస్తామని చెబుతోంది. కానీ ఆరు నెలలకు కూడా రైతుకు నగదు అందడం లేదు. ఓ వైపు ప్రభుత్వం అనుసరిస్తోన్న రైతు వ్యతిరేక విధానాలు, మరో వైపు వరదలు, అకాల వర్షాలతో వరి సాగు రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. వరి సాగు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆహార సమస్య తలెత్తే ప్రమాదం ఉందని రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**Source : Janasena Asthra**



# ప్రజా సమస్యలు పట్టవా..?

- రోడ్డు విస్తరణ పేరుతో తొలగించిన "పాకిస్థాన్ దుకాణాల" స్థానంలో ఫుడ్ కోర్టు ఏర్పాటా..?
- నిత్యం రద్దీగా ఉండే చోట అవసరమా..?
- తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి
- లేనిపక్షంలో ప్రజా ఉద్యమం తప్పదు
- విజయవాడ 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వేంపల్లి గౌరీ శంకర్





**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక పశ్చిమ నియోజకవర్గం 54 డివిజన్ గణపతి రావు రోడ్డులో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు పనులు వేగంగా జరుగుతున్నాయి. తక్షణమే ఆ పనులు ఆపకపోతే పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వేంపల్లి గౌరీ శంకర్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్కడ రోడ్డు మీద పడే ట్రాఫిక్ ఇబ్బందుల చూసి రిస్కు తీసుకొని పాకిస్థాన్ దుకాణాలను తొలగించి రోడ్డును విస్తరించారు. ఇప్పుడు మళ్లీ అక్కడే ఫుడ్ కోర్ట్ పెట్టాలని స్థానిక వైసీపీ కార్పొరేటర్, మేయర్, ఎమ్మెల్యేలు వారి స్వార్థం కోసం వీళ్ల అక్రమ సంపాదన కోసం గవర్నమెంట్ అధికారంతో పనులు చకాచకా జరిపిస్తున్నారు. ఆ పక్కనే అతి తక్కువ దూరంలో ఉన్న రైల్వే స్టేషన్, బస్టాండ్ నుంచి వచ్చే ఆడపిల్లలు, పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు ఎంతోమంది కుటుంబంతో ఇదే దారిలో వెళ్లాలి. అసలే పశ్చిమ నియోజకవర్గ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లేడు బ్యాచ్, గంజాయి బ్యాచ్ ఆగడాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ తరుణంలో ఈ ఫుడ్ కోర్ట్ గాని పెడితే వన్ టౌన్ ప్రజలకి రక్షణ కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పనులు ఆపించకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## ఆముదాలవలసలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



**ఆముదాలవలస (జనస్వరం) :** పొందూరు మండలం, కింతలి పంచాయతి, ఖాజీపేట గ్రామంలో ఖాజీపేట గ్రామ జనసేన నాయకులు ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇంఛార్జి పేడాడ రామ్మోహనరావు పాల్గొన్నారు. ఖాజపేట గ్రామ జనసేన నాయకుడు పల్ల పవన్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, భారీగా వచ్చిన జన సైనికుల మధ్య ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామ జనసైనికులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక్క జగన్ రెడ్డి వ్యవస్థ తప్ప అన్ని వ్యవస్థలు భారీగా దెబ్బతిన్నాయని, కేంద్రీయ అవినీతితో మొత్తం రాష్ట్రం దివాలా తీసే పరిస్థితిలో ఉంది అని ఆవేదన వ్యక్తం చేసారు. ఏ ఒక్క మినిస్టర్‌కి ఆయా శాఖ గురించి పరిజ్ఞానం లేకపోవడం మన కర్మ అని అన్నారు. ఈరోజు మన రాష్ట్రంలో పంచాయితీ రాజ్ వ్యవస్థ అసలు ఉందా? అని ప్రశ్నించారు. పంచాయతీ నిధులను పంచాయితీ కోసం కాకుండా తన స్వంత నిర్ణయాలు కోసం ఈ సీఎం లాక్కుంటున్నారని సర్పంచ్‌లు రోడ్లు ధర్నా చేయడం మహాత్మా గాంధీ కన్న గ్రామ స్వరాజ్ కి తూట్లు పొడవటమేనని మండిపడ్డారు. జనసేన అధికారంలోకి వస్తే పూర్తి అధికారం సర్పంచ్‌లకే ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షులు యలకల రమణ, పైడి మురళీ మోహన్, నియోజకవర్గ నాయకులు సిరలాపు గణేశ్, కొంచాడ సూర్య, యతిరాజుల గోపాల కృష్ణ, శ్రీను మాస్టర్, మండల నాయకులు పొన్నాడ బాల కృష్ణ, కోరాడ రాజు, రామ్ లక్ష్మణ్, వంగ్రాపు బాలకృష్ణ, సురేష్, జారజాపు గణేశ్, గోవింద, రాజు, సంతోష్, రమేష్, రాము పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వ కిట్లు పంపిణీ

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యులకు ఐ.డి. కార్డులు, సభ్యత్వ కిట్లు (బ్యాగ్, గ్లాస్, బుక్, పవన్ కళ్యాణ్ మనోగతం బుక్)ను నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా సభ్యత్వ నమోదు చేసిన వాలంటీర్ సభ్యులకు శ్రీకాళహస్తి పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసి అందజేశారు. క్రియాశీల సభుత్వం నమోదు చేసిన వాలంటీర్లను వినుత దుశ్శాలువతో సన్మానించి వారు చేసిన సభ్యత్వ కిట్లను అందజేశారు. నియోజకవర్గంలో 2100 మంది సభ్యులు 500 రూపాయలు కట్టి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా క్రియాశీల వాలంటీర్ సభ్యులు క్షేత్ర స్థాయిలో బలంగా పోరాడి రానున్న ఎన్నికల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురవేయాలని క్రియాశీల సభ్యులను కోరారు.



## సరుబుజ్జిలి మండలం ముఖ్య నాయకులతో మండల కమిటీ చర్చ సమావేశం



**సరుబుజ్జిలి (జనస్వరం) :** మండల నాయకులు, సలహాలు వారి సూచనలు మేరకు మండల అధ్యక్షులు పైడి మురళీ మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్ మోహన్ రావు పర్యవేక్షణలో ప్రతిఒక్కరి అభిప్రాయాలు తీసుకొని మండల కమిటీలు గురుంచి, బూత్ కమిటీలు గురుంచి, మండలంలో భవిష్యత్తు కార్యచరణ, ప్రజా సమస్యల పైన ఇంకొన్ని కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశాన్ని దృష్టిలో పెట్టుకొని అలాగే గతంలో గల అనుభవాలు పరిశీలించి జనసేన నాయకులు సలహాలు పరిధిలోకి తీసుకొని పేడాడ రామ్ మోహన్ సూచనల మేరకు జనసేన సిద్ధాంతాలకు అనుగుణంగా అతి త్వరలో మండల కమిటీలు, బూతు కమిటీలు, మండలంలో పార్టీ కార్యక్రమాల కార్యచరణ తెలియజేయడం జరుగుతుందని, మండల అధ్యక్షులు పైడి మురళీ మోహన్ తెలిపారు. ఈ సమావేశంలో మండల నాయకులు సింగపూర్ ఉమా మహేశ్వరరావు, బొంగు అన్నంనాయుడు, పేడాడ రమణ, తోట సునీత, గొల్లపల్లి శ్రీధర్, సంఘంశెట్టి తేజేశ్వరరావు, మురాల విన్నారావు, కెల్లీ అప్పలరాజు, సత్తివాడ రామకృష్ణ, తులగపు ధనుంజయ్ రావు, గదిల రాజు, దాసరి అది, బడద ఎర్రంనాయుడు, బీ.జాని, జీ.కళ్యాణ్ కుమార్, జీ.రాజుకుమర్, మూడాడ్ల సత్యనారాయణ, మూడాడ్ల లోకేశ్వరరావు, కే.రజిత కుమార్, జోషప్, పీ.హేమ సుందర్, గౌరినాయుడు, మూడాడ్ల పార్వతీశం, ఏ.పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## బొబ్బిలి జనసేనపార్టీలోకి చేరికలు



**బొబ్బిలి (జనస్వరం) :** ఉమ్మడి విజయనగరం జిల్లా, సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలం, కన్నంపేట గ్రామ జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన జనసేన జెండా ఆవిష్కరణ, సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు పాల్గొన్నారు. సమావేశం అనంతరం బాబు పాలూరు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలను జనసేన కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికి, గ్రామ స్వరాజ్యం జనసేన పార్టీ ద్వారానే సాధ్యమని, కన్నంపేట గ్రామ ప్రజల నుంచి వచ్చిన అశేషమైన స్పందన, మీ మద్దతు 2024 వరకు ఇలాగే కొనసాగించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటేసి, జనసేన ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడానికి దోహద పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ నాయకులు రేగు మహేష్, మక్కువ మండల నాయకులు గేదెల రిషి వర్ధన్, సాలూరు మండల అధ్యక్షులు శివ, బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, సీతానగరం మండల నాయకులు పోతల శివ శంకర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

### యువత మేలుకో.. నీ తల రాతను మార్చుకో..

రాష్ట్ర విభజన మాయని గాయంగా ఓ పక్క ఉంటే విభజిత రాష్ట్రాన్ని కాస్తా పాలకులు అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి పేరుతో వివిధ ప్రాంతాలుగా విడగొట్టారు కానీ ఇప్పటికీ ఎన్నో ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా అభివృద్ధికి నోచుకోని ఉత్తరాంధ్ర లాంటి ప్రాంతాలు ఇంకా ఉన్నాయి. సమాజ, దేశం పట్ల ప్రేమ అణువంతైనా లేని పాషాణంగా మారి ప్రలోభాల భ్రాంతిలో ప్రజలను ఉంచే స్థితికి విరుద్ధంగా "యువశక్తి" కార్యక్రమాన్ని నిర్వహించి ఎందరో యువతలో స్ఫూర్తిని నింపారు జనసేనాని పవన్ కళ్యాణ్. రేపటి తరాల కోసం, స్వచ్ఛమైన సమాజం కోసం, పారదర్శకత కోసం, జవాబుదారీతనం కోసం, ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న పరిష్కారం కానీ సమస్యలను రాష్ట్రం నలువైపు నుండి తమ గళం వినిపించేందుకు 100 మందిని ఒక వేదికపై చేర్చి జాతీయ యువజన దినోత్సవం నాడు యువతను మరింత ముందుకు నడిపించేందుకు సమాయత్తం చేసి మార్గదర్శనం చేసేందుకు చేసిన ఈ ప్రయత్నం అనితర సాధ్యం. "యువతరానికి ఏ సంపద విడిచిపెట్టాం యుద్ధం రక్తం కన్నీరు, తప్ప గాయాలు బాధలు వేదనలు తప్ప, కలలు కలలు తప్ప, పిరికితనం మోసం తప్ప అని సందేశం ప్రారంభించి, ఒక దేశపు సంపద నదులు కాదు, అరణ్యాలు కాదు ఖనిజాలు కాదు.. కలల ఖనిజాలతో చేసిన యువత అని శేషేంద్ర శర్మ వ్రాసిన అక్షర సంపదతో ఉత్తేజం నింపుతూ ఉత్తరాంధ్ర సమస్యలన్నీ ఉదహరిస్తూ ఆ సమస్యలన్నింటికి పరిష్కారం తాము చూపగలం అని చెప్పటం సమస్యల పట్ల ఉన్న అవగాహన పరిష్కారానికి చెప్పట్టగలిగే కార్యాచరణ చేయగల సత్తా, ఆయన చిత్తశుద్ధి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.

ఇక ఉత్తరాంధ్ర విషయానికి వస్తే కళలకు ప్రసిద్ధి, పచ్చని ప్రకృతి, అపార ఖనిజ సంపద, అక్రమ మైనింగ్, పొడవైన తీర ప్రాంతం, ఉద్దానం, వ్యవసాయం, తాగు నీరు, సాగు నీరు, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య లాంటి కనీస సౌకర్యాల లేకపోవటం, గంజాయి సాగు మత్యకారులను పట్టించుకోకపోవడం ఉపాధి లేక వలసలు, విశాఖ స్టీల్ ప్లాంట్, సెజ్‌లు భూముల కబ్జాలు ఇలా ఎన్నో సమస్యలపై వివరిస్తూ ప్రభుత్వ తీరును, ఆ ప్రాంతం నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, మంత్రులను దుయ్యబట్టారు.

ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు అధికారం లేకుండా ఏ స్వార్థం లేకుండా కార్మిక, కర్షక, శ్రామిక, అణగారిన, అన్నార్తుల, బాధిత, పీడిత, వర్గాలకు, యువతకు, మహిళకు నేను అండగా ఉంటానని అభయం ఇవ్వటమే కాదు అక్రమార్కుల, ఆక్రమణదారుల, దౌర్జన్యకారుల, దోపిడీ దారులకు హెచ్చరిక చేయటమే కాక బాధితుల గుండె గోడు వింటూ. పీడితుల ఘోష చూసి చలిస్తూ, అణగారిన వర్గాల వారి అండగా నిలుస్తూ, అన్నింటికీ మించి మనోధైర్యం నింపి అభయమిచ్చే విధంగా యువతకు స్ఫూర్తిని రగిల్చారు. అవి మాటలు కావు తుపాకీ నుండి పేలిన తూటాలు, పాలకుల పై సమస్యలపై ప్రశ్నించుటకు పోరాడుటకు అవి దిశా నిర్దేశాలు. రేపటి పోరాటాలకు మార్గదర్శకాలు.

ఉత్తరాంధ్ర నుండి వలసలు ఆగిపోయేలా చేసి, విశాఖను ఆర్థిక రాజధానిగా చేసి ఏ పెట్టుబడులు, ఉపాధి కలిపించే పరిశ్రమలు వెళ్లిపోయాయో వాటిని రప్పించి, కొబ్బరి జీడీ మామిడి విరివిగా ఉండే ఈ ప్రాంతంలో వాటికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేస్తామని, మత్యకారుల కోసం జెట్టీలు నిర్మించి వలసలు అపుతామని, గంజాయి సాగు చేస్తున్న పక్కదారి పట్టిన యువత కు ఉపాధి అవకాశాల కల్పనకు, విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్మెంట్, పంచాయితీ నిధులు పక్కదారి పట్టకుండా సక్రమంగా వినియోగించేలా చర్యలు, పారిశ్రామిక ప్రాంతాల్లో సేఫ్టీ ఆడిట్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రక్షాళన ఇవ్వన్నీ తమకు అవకాశం ఇస్తే ఉత్తరాంధ్ర ప్రాంతానికి నెరవేర్చే హామీలు గా చెప్పారు
ప్రభుత్వ నిర్లక్ష్యం అడుగడుగునా కనిపించే ఈ రోజుల్లో ఇవన్నీ ప్రభుత్వానికి కనపిస్తున్నా పట్టించుకోని ఏళ్లుగా పాతుకుపోయి ఉన్న సమస్యలు.

**కాలాలు, ఋతువులు మారుతున్నాయి**
**రోజులూ, గంటలు గడిచిపోతున్నాయి**
**మనం మారట్లేదు**
**యువతా మేలుకుంటే తీరు మార్చుకొని**
**మన భవిష్యత్తు కోసం పోరాడే జనసేనకు ఒక్క అవకాశం ఇద్దాం.**

**- నారీస్వరం**

# ఆంధ్రా వీరప్పన్.. జగన్..!

(మొదటిపేజీ తరువాయి)

**నేరాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్**

ఆంధ్రప్రదేశ్‌ను నేరాలకు అడ్డాగా మార్చారు. 30 వేల మంది ఆడపడుచులు కనిపించకుండా పోతే ఓ బాధ్యత గల ముఖ్యమంత్రి వారు ఏమయ్యారో తెలుసుకునేందుకు కనీసం ఓ సమీక్ష నిర్వహించింది లేదు. పోలీసు వ్యవస్థతో మాట్లాడింది లేదు. గంజాయి రవాణాలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపారు. గంజాయి మత్తులో నేరాలు అధికం అయ్యాయి. గంజాయి నియంత్రణ కోసం పనిచేసి, వేలాది కిలోల గంజాయిని పట్టుకొని తగులబెట్టిన గౌతం సవాంగ్ వంటి ఐపీఎస్ అధికారిని అర్జంటుగా బదిలీ చేశారు. విశాఖ ఎంపీ కుటుంబాన్ని ఓ రౌడీషీటర్ బంధించే స్థాయికి పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డల రక్షణకు భరోసా లేదు. నోబెల్ శాంతి బహుమతి పొందిన కైలాష్ సత్యర్థి ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్నంత చిన్నారుల అక్రమ రవాణా మరెక్కడా లేదని చెప్పడం అంతా గమనించాలి. ఎందుకు చిన్నారులు మాయం అవుతున్నారు..? వారెక్కడికి వెళున్నారు అనేది గమనించాలి. నేను ఆడపడుచుల అదృశ్యం మీద గొంతు ఎత్తితే, వైసీపీ నాయకులు నోరు వేసుకొని నా మీద బూతుపురాణంతో పడ్డారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఆడపడుచుల మిస్సింగ్ కేసుల మీద కేంద్రమే పార్లమెంటు సాక్షిగా వివరాలు వెల్లడించింది. వాటిలో నేను చెప్పిన కంటే లెక్కలు ఎక్కువగానే ఉన్నాయి.

**జగన్ ఒక దొంగ... డెకాయిట్**

జగన్ ఒక దొంగ, డెకాయిట్. లెక్కలు చూపించకుండా వేలకోట్లు దోచేశాడు. ఈ రోజుకి కాగ్ లెక్కలు చెప్పండి అని అడిగినా చెప్పడం లేదు. మన రాష్ట్రంలో దాదాపు చిన్నా, పెద్ద కలిపి 13,371 పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీలు స్వతంత్రంగా వ్యవహరించాలి. సొంత అవసరాల కోసం ఇతరులపై ఆధారపడకూడదు. స్వావలంబన సాధించాలి. గ్రామాలు బావుంటేనే దేశం బాగుంటుంది. గ్రామ స్వరాజ్యం గురించి మహాత్మా గాంధీ చెప్పిన మాటలివి. గ్రామ స్వరాజం అంటే వాలంటీర్లతో నింపేయడం అనుకుంటున్నాడు జగన్. పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులను దాదాపు రూ.1,191 కోట్లు దారి మళ్లించి వాలంటీర్లకు జీతాలుగా ఇచ్చేశాడు. దీంతో గ్రామాల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేకుండా చేశారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక పంచాయతీ రాజ్ వ్యవస్థకు పునర్జీవం పోస్తాం. పంచాయతీల నిధులు గ్రామాభివృద్ధికే ఖర్చు పెట్టేలా చూస్తాం. గ్రామ సభలను బలోపేతం చేసి స్థానిక వనరులపై సంపూర్ణ అధికారం ఉండేలా చేస్తాం. గ్రామాలకు ప్రథమ పౌరుడైన సర్పంచులను డమ్మీలు చేసి వాలంటీర్లు అనే సమాంతర వ్యవస్థను తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధం. దానిపై సర్పంచులు న్యాయం పోరాటం చేస్తే జనసేన వారికి అండగా నిలబడుతుంది..

**విశాఖను దోపిడీ కేంద్రంగా మార్చిన వైసీపీ**

వైసీపీ వచ్చాక విశాఖలో జరిగిన దోపిడీ మరెక్కడా జరగలేదు. నేను మరి మరి ఎంతో మొత్తుకొని మరీ చెప్పాను. వైసీపీ ప్రభుత్వం వస్తే ప్రకృతి వనరులు మింగేస్తారని, కొండలను కొల్లగొడతారని చెవులకు ఇళ్లు కట్టుకొని మరీ చెప్పాను. నా మాట వినలేదు. వైసీపీ వచ్చిన తర్వాత విశాఖలో జరిగిన విధ్వంసం, దోపిడీ మరెక్కడా జరగలేదు. సముద్ర తీరానికి మణిహారంలాంటి రుషికొండను పూర్తిగా కొల్లగొట్టారు. శ్రీలంక, తమిళనాడు ప్రాంతాల్లోనే కనిపించే ఎర్రమట్టి దిబ్బలను లేపేశారు. భూ అక్రమాలకు విశాఖను కేంద్రంగా చేసి, వేలాది ఎకరాలు మింగేయడానికి పన్నాగం పన్నుతూనే ఉన్నారు. ప్రశాంతతకు మారుపేరైన మహిళల భద్రతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న విశాఖను శాంతిభద్రతలకు విఘాత కేంద్రం చేశారు. ప్రకృతి అందాలకు నెలవైన విశాఖను భయం గుప్పిట బతికేలా మార్చారు..

**ఆంధ్రా యూనివర్శిటీను జగన్ భ్రష్టు పట్టించాడు.**

సమాజానికి ఎంతో గొప్ప వ్యక్తులను అందించిన ఆంధ్ర యూనివర్సిటీని జగన్ భ్రష్టు పట్టించాడు. కట్టమంచి రామలింగా రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ లాంటి మేధావులు ఉప కులపతులుగా ఆంధ్రా యూనివర్సిటీని ఒక గొప్ప స్థాయికి తీసుకువెళ్లారు. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ర్యాంకింగ్స్‌లో ఐదేళ్ల క్రితం 29వ స్థానంలో ఉన్న ఏయూ 76వ స్థానానికి పడిపోయింది. వర్సిటీని వైసీపీ కార్యాలయంగా మార్చేశారు ఇప్పటి వీసీ, వైసీపీ నాయకుల పుట్టిన రోజులను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. విద్యార్థులకు మందు, గంజాయ్ సులభంగా దొరుకుతోంది. వర్సిటీ భూములను ముక్కలుగా చేసి రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. అధికారంలోకి వస్తే విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పి ఫీజులు పెంచేశారు, కీలకమైన డిపార్టుమెంట్లు తీసేశారు. ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేటికి దాదాపు వెయ్యి పోస్టులను ఖాళీగా ఉంచారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయించేలా చూడాలని కాలేజీ ప్రిన్సిపల్స్‌కు వర్సిటీ వీసీ అడగడమేంటి? ఆయన పనిచేసిది. విద్యార్థుల కోసమా? వైసీపీ నాయకుల కోసమా? వీసీ చర్యలపై కేంద్ర మానవ వనరుల శాఖకు ఫిర్యాదు చేస్తాం. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రయూనివర్సిటీని ప్రకాళన చేస్తాం.

**ఓటమి తర్వాత రాజకీయ పునరుజ్జీవం పోసింది విశాఖ**

2019లో గొప్ప ఆశయం కోసం ప్రత్యక్ష ఎన్నికల్లో అడుగుపెట్టి, ఓటమిలో ఉన్న నాకు రాజకీయ పునరుజ్జీవం పోసింది విశాఖ నగరము. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇసుక కొరత వల్ల తమ కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయని, తమ కోసం పోరాడేందుకు ముందుకు రావాలని, భవన నిర్మాణ కార్మికులు ముగ్గురు మంగళగిరిలో నన్ను కలిసేందుకు వచ్చిన క్షణాలు నాకింకా గుర్తి. 32 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పి కన్నీరుమున్నీరయ్యారు. ఆ రోజు భవన నిర్మాణ కార్మికుల కోసం నేను కదిలితే, నాకు లక్షలాదిగా ఎదురొచ్చి మద్దతు తెలియజేసింది విశాఖ నగరమే. మళ్లీ ప్రజల కోసమే నా పోరాటం అని తెలియజెప్పిన విశాఖ నగరం అంటే ఇప్పటికీ అమితమైన ఇష్టం. నన్ను గుండెల్లో పెట్టుకున్న ఇక్కడి ప్రజల చైతన్యం చాలా గొప్పది. నాకు నటనలో పాఠాలు నేర్పి, మీ అందరికీ దగ్గర చేసిన విశాఖ నగరం నాకు అన్నం పెట్టిన నేల. జగదాంబ జంక్షన్ లో 25 ఏళ్ల క్రితం సుస్వాగతం. సినిమా కోసం బస్సు మీద ఎక్కి డాన్స్ చేసినపుడు సిగ్గుతో ఉన్న నాకు, అది జగదాంబ జంక్షన్ లో మళ్లీ లక్షలాది మంది జనం సాక్షిగా రాజకీయ ప్రసంగం ఇచ్చిన ప్రాంతం ఇది. ఉత్తరాంధ్ర మాండలీకం, సంస్కృతి మీద గౌరవం కలిగించిన విశాఖకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. విశాఖ నుంచి వైసీపీని పూర్తిగా విముక్తం చేసే వరకు మనం కలిసి కట్టుగా పోరాడుతాం. మళ్లీ ప్రశాంత విశాఖను అంతే అందంగా సాధించుకుందాం.

**ఏ ఫర్ ఆల్కహాల్ ... బీ ఫర్ బాంబ్.. సీ ఫర్ ఛీటింగ్**

జగన్ మాట్లాడితే అమ్మఒడి అని అంటాడు. ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు ఉన్నా అమ్మబడి ఇస్తామని చెప్పారు. తరువాత మాట మార్చి కుటుంబంలో ఒకరికే అని మెలిక పెట్టారు. ఇప్పుడు ఆ ఒక్కరికి ఇవ్వడానికి రకరకాల కారణాలతో అర్హులను జాబితా నుంచి తొలగిస్తున్నారు. ప్రచారం కోసం వేసిన అమ్మఒడి పోస్టర్ లో జగన్ పిల్లలతో ఏదో రాయిస్తున్నట్లు ఉంటుంది. రాష్ట్రంలో పరిస్థితి బట్టి ఆయన ఏ' అంటే అల్కహాల్, బి అంటే బాంబ్. సి ఛీటింగ్ అని భవిష్యత్తు తరాలకు రాయిస్తున్నట్లు అనిపిస్తోంది. వైసీపీ హయాంలో దాదాపు మూడు లక్షల నుంది విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్స్ నుంచి డ్రాప్ అవుట్ అయ్యారు. 50 వేలు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మాట్లాడితే మెగా డీఎస్సీ: తీస్తామని గొప్పలు చెప్పే ఈ ప్రాంతం మంత్రి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు దాని ని పూర్తి చేయలేక పోయారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం డబ్బులు విడుదల చేయని ఈ ప్రభుత్వం... బైజూస్ సంస్థకు మాత్రం రూ.500 కోట్లు ఇస్తుంది.

**విశాఖలో ప్రభుత్వ ఆస్తులు తాకట్టు... రూ. 25వేల కోట్లు అప్పు**

కరెంటు బిల్లులతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. 8 రకాల అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఒకప్పుడు రూ.253 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు రూ. 513 పరిగిపోయింది. వైసీపీకి ఓటు వేసిన పాపానికి చెత్త పన్ను కట్టాల్సి వస్తోంది. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే పెట్రోల్ ఛార్జీలు అధికంగా వసూలు చేస్తున్నారు. నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి.. రూ. 25 వేల కోట్ల అప్పు తెచ్చుకునేందుకు వైజాగ్ నగరంలోని రూ. వేల కోట్ల విలువైన 128,70 ఎకరాల ప్రభుత్వ భూములు, భవనాలు, ఖాళీ స్థలాలను వివిధ బ్యాంకులకు తాకట్టు పెట్టారు. ప్రభుత్వ ఆస్తులను పెంచాల్సిన ముఖ్యమంత్రి. వాటిని తాకట్టు పెట్టి వేలకోట్లు తీసుకొచ్చి దోచుకుంటున్నారు. ప్రకృతి వనరులు, ప్రజాధనం దోచుకుంటున్న ప్రతి వైసీపీ నాయకుడి చిట్టా కేంద్రం దగ్గర ఉంది. భవిష్యత్తులో ప్రతి ఒక్కరి బాగోతం బయటకు వస్తుంది. ప్రజాక్షేత్రంలో శిక్ష పడుతుంది. పరిశ్రమల పేరు చెప్పి ఉత్తరాంధ్రను డంపింగ్ యార్డుగా మార్చేశారు. పారిశ్రామిక కాలుష్యంతో జీవితాలు చిన్నాభిన్నం అయిపోతున్నాయి. పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఆడబిడ్డలకు గర్భ కోశ వ్యాధులు వస్తున్నాయి. పీల్చే గాలి కలుషితం అయిపోతే వేల కోట్లు ఖర్చు చేసినా ఫలితం ఉండదు. ప్రజాస్వామ్యంలో ఆలోచించి ఓటు వేయకపోతే మనమే నష్టపోతాం. విశాఖ సంఘ విద్రోహ శక్తులకు అడ్డగా మారిందని, ల్యాండ్, మైనింగ్, కల్తీ మందుల వ్యాపారం ఎక్కువైపోయాయని సాక్షాత్తూ దేశ హోం మంత్రి అమిత్ షా చెప్పారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే వైసీపీ హయాంలో జరిగిన భూ కుంభకోణాన్ని బయటకు తీస్తాం. దోషులను ప్రజాక్షేత్రంలో నిలబెట్టి తీరుతాం.

**వ్యక్తికి కట్టుబడి పనిచేస్తున్నారు.**

జగన్‌కు పాలించమని అధికారం ఇస్తే ప్రజలను పీడిస్తున్నాడు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలని మాటలు చెప్పి కీలకమైన పదవులను ఒకే కులంతో నింపిశాడు. పదవులన్ని ఒకే కులానికి కట్టబడితే వాళ్లు రాజ్యాంగానికి కాకుండా వ్యక్తికి, కులానికి కట్టుబడి పనిచేస్తారు. జనసిన పార్టీ అధికారంలోకి రాగానే కీలమైన పదవుల్లో అన్ని కులాలకు ప్రతినిధ్యం కల్పిస్తాం. చిన్న పాటి ప్రభుత్వం ఉద్యోగానికి దరఖాస్తు పెట్టాలంటే పోలీసు కేసులు ఉన్నాయా? లేదా? అని చూస్తారు. జగన్ మీద 38 కేసులు ఉన్నాయి. అలాంటి వ్యక్తి ప్రజలను, అవినీతి నిరోదక శాఖను నియంత్రిస్తున్నాడు. దోపిడీలు, దౌర్జన్యాలు, స్కాంలు చేసిన వారిని రాజ్యాధికారంలో కూర్చొబెట్టి తప్పు మనం చేశాం. రాష్ట్రం కోసం బలిదానాలు చేసిన పొట్టి శ్రీరాములుల్ల లాంటివారికి విగ్రహాలు పెట్టరుగానీ రాష్ట్రాన్ని దోచుకున్న వైఎస్సార్ లాంటివారికి ఊరూరా విగ్రహాలుపెట్టారు.

**తెలంగాణ ప్రజల ఆక్రోశానికి జగన్ కూడా కారణం**

తమ నేల, తమ ప్రాంతం, తమ ఉద్యోగాలు, తమ నీళ్లు, నిధులు కోసం పోరాడి తెలంగాణ తెచ్చుకున్న అక్కడి యువత ఆవేశానికి జగన్ లాంటి వ్యక్తుల బహిరంగ దోపిడీ కూడా ఓ కారణమే. ప్రత్యక్షంగా జగన్ లాంటి వారి భూముల దోపిడిని చూసిన అక్కడి యువత, ఇలాంటి వారి వల్లే మనం వెనుకబడుతున్నాం.. మన వనరులు దోచుకుంటున్నారనే కోపంతో ప్రత్యేక రాష్ట్రం కోరుకున్నారు. జగన్ లాంటి వారి దోపిడీని చూసి, ఆంధ్ర వ్యక్తులంతా దోపిడీదారులు అని అనుకోవడమే కాదు... అది నినాదంగా ముందుకు వెళ్లారు. నేను మొదటి నుంచి జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కాకూడదు అని ఎందుకు చెబుతున్నాను అంటే.. తెలంగాణలో వీరు సాగించిన భూదందా, స్కాంలను చూసి విసిగిపోయాను. అదే పరిస్థితి ఆంధ్రాకు వస్తుందని భయపడ్డాను. నా భయం ఇప్పుడు ఆంధ్ర ప్రజలంతా ప్రత్యక్షంగా చూస్తున్నారు.. అనుభవిస్తున్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో 5 సంవత్సరాలు చాలా కీలకం. ప్రజాస్వామ్యంలో ఏ మాత్రం ఆలోచించకుండా మనం ఓటు వస్తే, 5 ఏళ్ల పాటు మన తలరాతల్ని రాసే అధికారం ఇచ్చినట్లే, అది ఎంతటి విపరిణామాలకు దారి తీస్తుందో, మనం ఎలా వెనుకబడతామో ఆంధ్ర ప్రజలు ఇప్పటికైనా గుర్తించాలి. ప్రకృతి వనరులు అనేవి జగన్ సొంత ఆస్తులు కావు.. అవి ఉమ్మడి ఆస్తులు, జగన్ తన సామ్రాజాన్ని పెంచుకునేందుకు దేనికైనా తెగిస్తాడు. ఆంధ్ర తన నేల అయినట్టు, ప్రజలంతా బానిసలుగానే అతడి ఆలోచనలు ఉంటాయి. పోలీసులు దగ్గర నుంచి సామాన్యుల వరకు అందరినీ భయపెట్టి పాలన సాగించాలనే మనస్తత్వం ఉన్న వాడు జగన్. రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయడం జగన్ కు తెలియని పని. నేను ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం, హక్కుల కోసం పోరాడే వాడిని. 2014లో తెలుగుదేశానికి మద్దతు ఇచ్చినా, తర్వాత జరిగిన కొన్ని పరిణామాలతో బయటకు వచ్చి టీడీపీని నిలదీశాను. నరేంద్ర మోదీ వంటి పెద్దలతో సన్నిహిత పరిచయం ఉన్నప్పటికీ, ప్రత్యేక హోదా గురించి బీజేపీ తోనూ విభేధించాను. నాకు ప్రజల సంక్షేమం మాత్రమే ప్రధాన ఏజెండా. వారి గురించి మాత్రమే నా ఆలోచన, ఇప్పుడు కూడా. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని చెబుతున్నాను. అంటే వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే జరిగే దుష్పరిణామాలు మన ఊహకు కూడా అందని విధంగా ఉంటాయి.

ఈ కారణంతోనే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వమని చెబుతున్నాను. మరోసారి వైసీపీ అధి కారం చేపడితే. ఆంధ్రాను ముక్కలుగా చేసి అమ్ముకుం టారు. ఇది సత్యం" అన్నారు.

# మూడో విడత వారాహి విజయ యాత్ర విజయవంతం కావాలి

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మూడో విడత వారాహి యాత్ర విజయవంతం కావాలని అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలని కోరుతూ స్థానిక 40వ డివిజన్ జనసేన పార్టీ యాక్టివ్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ ఎం.హనుమాన్ ఆధ్వర్యంలో ఘాట్ రోడ్డులో ఉన్న కామధేను అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి, ప్రకాశం బ్యారేజ్ దగ్గర ఉన్నటువంటి హుస్సేనిషా ఖాధరి దర్గాకి పాదయాత్రగా వెళ్లి డివిజన్ అధ్యక్షులు తమ్మిన. లీలా కరుణాకర్, ఏలూరు. సాయిశరత్, సింగెనం శెట్టి రాము గుప్తాలతో చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎం. హనుమాన్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని, అదే విధంగా పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి అవ్వాలని అమ్మవారిని కోరుతూ జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి, నగర అధ్యక్షులు అయినటువంటి పోతిన మహేష్ ఆదేశాల మేరకు అమ్మవారికి పూజల నిర్వహించి 108 కొబ్బరి కాయలు కొట్టినట్లు తెలిపారు. అనంతరం పాదయాత్ర చేసి దర్గాలో చాదర్ సమర్పించామని, ఎస్కె. గయాజుద్దీన్ అతనికి కనీసం జనసేన సభ్యత్వం కూడా లేదని అటువంటి వ్యక్తి జనసేన పార్టీ పేరు చెప్పుకుంటూ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తాడని అతను వెల్లంపల్లి శ్రీనివాస రావుతో కలిసి చేస్తున్న అక్రమాలు మాకు తెలుసని త్వరలోనే పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని, తప్పక అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు తమ్మి న రఘు బాబు, రాళ్లపూడి గోవింద్ అడ్డగిరి. పుల్లారావు, నగర కార్యదర్శి బొట్టా. సాయికుమార్ చిరంజీవి యువత విజయవాడ సిటీ వైడ్ ప్రెసిడెంట్ పులిచేరి.రమేష్ జనసేన యువనాయకులు ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎస్కే పండు, తవ్వా మారుతి, ధారా రాము, నాగార్జున దుర్గారావు, నాగ చైతన్య, అశోక్, అక్షయ్, నాగేంద్రబాబు, దాసిన్ జగదీష్ పవన్ కళ్యాణ్ ప్రశాంత్, నాగరాజు, సాంబ సూరిబాబు, బండి రామకృష్ణ, సోమి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మెర గ్రామ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- న్యాయం జరిగేంత వరకు జనసేన పార్టీ మద్దతు
- కుమ్మెర గ్రామ భూ నిర్వాసితులకు అదనంగా రూ.లక్ష చెల్లించాలి
- కలెక్టర్ ఎ.ఒ శ్రీధర్‌కి వినతి పత్రం అందజేత
- ఇంటికో పెద్ద కొడుకుని అని చెప్పిన ఎమ్మెల్యే మాటలు చెప్పి గాలికొదిలేసారు
- కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఒక న్యాయం?
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఇంకో న్యాయమా ??
- పాలమూరు జిల్లా రైతుల పట్ల సవతి ప్రేమ ఎందుకు చూపిస్తుంది
- అభివృద్ధి అంటే ఇదేనా?
- వంగ లక్ష్మణ్ గౌడ్




**నాగర్ కర్నూల్ (జనస్వరం) :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పేరుతో కుమ్మెర గ్రామంలోని రైతుల భూములు తీసుకొని ఎకరానికి కేవలం నాలుగున్నర లక్షల రూపాయలు ఇచ్చారు. అదనంగా ఇస్తానన్న లక్ష రూపాయలు ఇవ్వలేదని గ్రామ భూ నిర్వాసితులు ఇటీవలే వంగ లక్ష్మణ్ గౌడ్‌కి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామ భూ నిర్వాసితులతో కలిసి, రైతుల పక్షాన నిలబడేందుకు, గ్రామంలోని భూ నిర్వాసితులకు అదనంగా చెల్లిస్తానన్న లక్ష రూపాయలు చెల్లించాలని వంగ లక్ష్మణ్ గౌడ్ కలెక్టర్ ఎ.ఒ శ్రీధర్‌కి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ కుమ్మెర గ్రామ భూనిర్వాసితులకు అండగా వారికి న్యాయం జరిగేంత వరకు జనసేన పార్టీ పూర్తి స్థాయిలో మద్దతుగా ఉంటుంది.. గతంలో ఎకరానికి కేవలం నాలుగన్నర లక్షల రూపాయలు ఇచ్చారు. వారికి అదనంగా చెల్లిస్తానని చెప్పిన లక్ష రూపాయలు చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకు అని చెప్పిన నాగర్ కర్నూల్ స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, అధనంగా లక్ష రూపాయలు ప్రకటించగలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరపోగు సాంబ శివుడు, రాకేష్ రెడ్డి, జనసేన పార్టీ నాగర్ కర్నూల్ నియోజకవర్గ నాయకులు మహేష్ గౌడ్, సూర్య వంశీ రెడ్డి, అరిఫ్, రాజు నాయక్, బోనాసి లక్ష్మణ్, ఎదుల శివ, నాగరాజు, హీమావర్ధన్, విజయ్, సంతోష్, చంద్రశేఖర్, కురుమూర్తి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో జనసేన పార్టీలోకి చేరికలు



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన రూరల్ నాయకులు భాను, హేమచంద్ర యాదవ్, సురేష్ ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు జనసేనలో చేరాయి. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ నుంచి దాదాపు 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ అంటే ఉదయాన్నుంచి సాయంత్రం దాకా ప్రతి ఒక్కరు కష్టపడు కష్టపడి జీవనం సాగించేవారే.. పవన్ కళ్యాణ్ కష్టానికి చాలా విలువ ఇస్తారు శ్రామికుల కష్టం తెలిసే విధంగా ఎప్పుడూ ఎర్రతుండు భుజాలపై మోస్తూనే ఉంటారు. ఎంతోమందికి ఆయనంటే అభిమానం, ఆయన చేసే పనులు మీద నమ్మకం. కానీ కొంత మంది పెత్తందారుల వల్ల అందరూ బయటికి రాలేకున్నారు. వారందరికీ తోడుగా మేము ఉంటాం ఎవరైనా బెదిరింపులకు గురి చేస్తే గాని, చట్టపరంగా గాని జనసేన పార్టీ జిల్లా యంత్రాంగం మొత్తం మద్దతుగా నిలుస్తామని మాటిస్తున్నాను. ఓటర్ల కొత్త జాబితా రాగానే ప్రతి వార్డులో వెరిఫికేషన్ జనసైనికులతో చేపట్టి బూతు లెవల్లో ప్రతి వార్డులో కూడా జనసైనికులని నిలిపే ప్రయత్నం చేస్తాం. నెల్లూరు రూరల్ లో చాలామంది పెత్తందారులు వెనుకబడిన వర్గాలకు చెందిన కొంతమందిని గుప్పిట్లో పెట్టుకొని మిగిలిన వారిని భయభ్రాంతులను చేస్తూ వాళ్ళ సుప్రయోజనాల కోసం వాళ్ళు ఎదుగుదల కోసం వాడుకుంటున్నారు. పార్టీలో చేరిన వారు ఎలాగో జనసేన పార్టీకి ఓటు వేస్తారు మిగిలిన వారిని అందరూ కూడా ప్రభావితం చేసే విధంగా మీరందరూ చేతులు కలిపి జనసేనకి, పవన్ కళ్యాణ్‌కి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అమాయక ప్రజలను మోసపుచ్చే విధంగా వారికి వారి కక్షలకు,దాడులకు మిమ్మల్ని రూరల్ ఏరియాలో పెత్తందారులు ఉపయోగించుకుంటున్నారు. జాగ్రత్తగా వ్యవహరించండి మన కోసం, కుటుంబం కోసం, సాటి మనుషుల ఎదుగుదల కోసం ఎంతైనా కష్టపడండి, ఎంతైనా పోరాడండి. పెత్తందారులు వారి స్వప్రయోజనాల కోసం మీరు బలి పశువులు కాకండి. జనసేనకు అధికారమిస్తే అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న అంబేద్కర్ సిద్ధాంతాన్ని నిజం చేసి చూపిస్తాం. పేదలు చక్కగా చదివించుకోవాలంటే పిల్లలకు సరైన విద్య అందడం లేదు, ఆరోగ్యం సరి లేకపోతే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పెద్ద అనారోగ్యం చేస్తే చూపించుకోలేని పరిస్థితి, రాష్ట్ర జిల్లా దాటి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. పేదలకు ఉచిత విద్య, వైద్య విధానాల్ని పెంపొందిస్తాం జనసేన పార్టీ అధికారంలోకి వస్తే .. ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ బలం నిరూపించేందుకు జనసేన నాయకులు కృషి చేస్తున్నారు. స్థానిక నాయకులు ఎదిగేందుకు వారికి మేము అండగా ఉంటాం, మీ ఇబ్బందులు తొలగాలంటే మీలో నుంచి నాయకులు రావాల్సిందే. కొత్త నాయకత్వానికి జనసేన స్వాగతం పలుకుతుంది.. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ సురేష్, నగేష్, శ్రీను, శ్రావణ్, హేమచంద్ర యాదవ్, భాను, బన్నీ, చిన్న రాజా, షాజహాన్, ఖలీల్, బన్నీ, వర, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## క్యారెక్టర్ లేని మీరా చిరంజీవిని విమర్శించేది

**మదనపల్లి (జనస్వరం) :** విశాఖపట్నంలో జరగబోయే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర అడ్డుకుంటే రాష్ట్ర అగ్నిగుండం అవుతుందని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ హెచ్చరించారు. గురువారం మైఫోర్స్ మహేష్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ క్యారెక్టర్ లేని అంబోతు అంబటి రాంబాబు, గట్కా కొడాలి నాని, ఉమ్మడి చిత్తూరు జిల్లా మంత్రి అని చెప్పుకోవడానికి సిగ్గుతో తలదించుకునే రోజా, క్యారెక్టర్ లేని అమరనాథ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, చిరంజీవి విమర్శించే స్థాయి మీది కాదని, చిరంజీవి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికుల ఎంతో సహనంతో వున్నా అనవసరంగా రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ సూచించారు. పవన్ కళ్యాణ్‌తో పెట్టుకోవడం ప్రభుత్వ పతనానికి నాంది అన్నారు. వైజాగ్‌లో వారాహి యాత్ర అడ్డుకుంటే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. తాగి ఊగే రోజా వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో వీర మహిళలు మల్లిక, సునీత, శోభ, రూప, శ్రీనాథ్, రమణ, అప్సర్, సల్మాన్, దేవ, లక్ష్మీపతి, ప్రశాంత్, పవన్ తదితరాలు పాల్గొన్నారు.



## కాకినాడ రూరల్‌లో జనం కోసం పవన్ -పవన్ కోసం మనం

**కాకినాడ (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గం కరప మండలం సిరిపురం గ్రామంలో గ్రామ అధ్యక్షులు నున్న మాధవ్, నున్న గణేష్ నాయుడు ఆధ్వర్యంలో జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి పాదయాత్ర చేస్తూ సమస్యలను జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ తెలుసుకున్నారు. ఈ గ్రామంలో పర్యటన చేస్తున్న నానాజీకి ప్రజలు వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ గ్రామంలో ప్రతి ఇంటికి కులాయి కలెక్షన్ లేదు, కలెక్షన్ ఇవ్వడం కోసం శంకుస్థాపన చేశారు కానీ పనులు మొదలుపెట్టలేదని తెలిపారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేదు రోడ్లపై చెత్త వేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ అవసరం ఉందని తెలిపారు. సిరిపురం గ్రామంలో యుపిఎస్ స్కూల్లో 55 మంది పిల్లలు ఉన్నారు కానీ పాఠశాలకు వంటశాల లేదని పాఠశాలకు గ్రౌండ్ లేదని తెలిపారు. గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాల అవసరం ఉన్నాయి. బీసీ స్మశాన వాటిక వరకు 10 ఎస్సీ స్మశాన వాటిక వరకు 10 విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నాయి. స్మశానకు వాటిక వద్ద నీటి సౌకర్యం లేదు చుట్టూ ప్రహరీ గోడ స్థానపు గదులు వసతులు కల్పించాలని తెలిపారు. గ్రామంలో కరెంటు వైర్లు కిందకు వేలాడుతున్నాయి. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం లేక



చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీసీ రోడ్ల నిర్మించాలని తెలిపారు. సిరిపురం గ్రామంలో హై స్కూల్ లేదు వేరే గ్రామానికి వెళ్లి విద్యాభ్యాసం చేయాల్సి వస్తుంది. గ్రామంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఉండేది కానీ దాని మెయింటినెన్స్ సరిగా లేకపోవడం వల్ల మూసి వేశారని, కానీ గ్రంథాలయ టాక్స్ వసూలు, సిరిపురం నుండి బురిలి దిబ్బ వరకు స్కూల్ నుండి స్మశాన వాటిక కాలువ వరకు సిరిపురం నుండి దుర్గంధశెట్టి వరకు కాలువ రోడ్డు నుండి నున్న శంకరయ్య పొలం వరకు వెళ్లే రోడ్లు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కరప మండల నాయకులు, మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు

## లోకం మాధవి ఆధ్వర్యంలో మన ఊరిలో జనవాణి

**నెల్లిమర్ల (జనస్వరం) :** మండలంలోని జోగిరాజుపేట పంచాయతీలో, మన ఊరిలో జనవాణి కార్యక్రమంలో భాగంగా లోకం మాధవి ప్రతిగడపకి పర్యటించి, స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు. లోకం మాధవి మాట్లాడుతూ జోగిరాజుపేట గ్రామంలో అధిక శాతం మంది రైతులు ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వం ఈ రైతులని ఎట్టి పరిస్థితుల్లో పట్టించుకోవట్లేదు అని, అలాగే కూలీలను కూడా విస్మరిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఉపాధి హామీ తప్పించి మిగతా ఎక్కడా పనులు దొరకట్లేదని, ఇలా అయితే కూలీ చేసుకుని కుటుంబం గడిపే వాళ్ల పరిస్థితి ఏంటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే మహిళలకి యువతకి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలంటే మన నెల్లిమర్ల నియోజకవర్గం లోకి పరిశ్రమలు రావాలని, పరిశ్రమలు అంటే కాలుష్యాన్ని చిన్ని ఎవరికో ఇచ్చే ఉద్యోగాలు కాదని, మన రైతులు పండించిన పంటకి వాటి అనుసంధానంగా పరిశ్రమలు పెట్టి, వాటిలో మన నియోజకవర్గంలోని అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఒక విద్యావంతురాలునని దేశ విదేశాలు తిరిగి అక్కడ పరిస్థితులు అన్నీ ఆకలింపు చేసుకొని మన ప్రాంతంలో ఏదో చేయాలని తపనతో రాజకీయా ల్లోకి రావడం మాధవి చెప్పారు.



తనది అవినీతి సొమ్ము కాదని కష్టపడి తన కష్టార్జితంతో సంపాదించిన ధనం అని, ఎంతోమందికి విద్య ఉద్యోగ అవకాశాలు ఈ 30 ఏళ్లలో కల్పించానని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ వ్యక్తి త్వం భావజాలం నచ్చే రాజకీయాల్లోకి వచ్చి జనసేన పార్టీ లో చేరినట్టు తెలిపారు. వైసీపీని గత ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించారని, సంక్షేమం సంక్షేమం తప్పించి అభివృద్ధిని కుంటున పడేశారని మాధవి తెలిపారు. ఆ సంక్షేమం కూడా ఉన్న వారికే ఇస్తున్నారని పేదవాడి చేతికి అందట్లేదని ప్రజలకు తెలిపారు. జగనన్న కాలనీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని, వారు ఇచ్చే ఇంటి బిల్లుకు కూడా ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని మాధవి మండి పడ్డారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ జనసేన పార్టీకి మద్దతు తెలియజేయాలని కోరారు.

### జనసేనపార్టీ సిద్ధాంతాలను తెలిపే విధంగా

## బొల్లారంలో పాదయాత్ర

**బొల్లారం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను ప్రజల ముందుకు తీసుకొచ్చే విధంగా పటాన్చెరువు పార్టీ ఇంచార్జ్ యడమ రాజేష్ నాయకత్వంలో జనంలోకి జనసేన కార్యక్రమం ద్వారా పటాన్ చెరువు నియోజకవర్గంలో బొల్లారం మున్సిపాలిటీలో హనుమాన్ టెంపుల్ నుంచి జ్యోతి థియేటర్ వరకు పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలందరి వద్దకు తీసుకువెళ్లడం తెలంగాణ అసెంబ్లీలో జనసేన గొంతు వినిపించే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జనవాని కార్యక్రమం నిర్వహించి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కదులుతూ రాజకీయ వ్యవస్థలో మార్పు దిశగా అడుగులు వేస్తుందని ఇంచార్జ్ రాజేష్ ఎడమ చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు, మెగా అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ



**సత్తెనపల్లి (జనస్వరం) :** సత్తెనపల్లి నియోజకవర్గ రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో ఘనంగా, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కిట్టు, అనుపాలెం గ్రామంలో ఘనంగా పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా, అనుపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు, తోట లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కార్యకర్తల కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. అలాగే మనం 500 రూపాయలు కడితే, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కార్యకర్తల కోసం, తన కష్టపడ్డ సొంత సొమ్మును 2000 రూపాయలు, కలిపి, తన సొంత డబ్బును ఇన్సూరెన్స్ గా కట్టి, జనసేన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిన ఒక పవన్ కళ్యాణ్ అని తెలిపారు. కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ క్రియాశీలక, రాజుపాలెం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పరిమి శీను, అనుపాలెం ఉపాధ్యక్షులు, అయినవోలు కోటి, అయినవోలు కొండ, నాయకులు, వీర్ల బ్రహ్మేశ్వరరావు, వీర్ల సతీష్, పసుపులేటి బాల, జనసైనికులు బాజీ, రమేష్, శివ మణికంఠ పాల్గొన్నారు.

## కేతిరెడ్డి అవ్వ ఫించన్ తీసేశాడు - మధుసూధన్ రెడ్డి ఫించన్ ఇస్తున్నారు



**ధర్మవరం (జనస్వరం) :** పట్టణంలోని 25వ వార్డు పార్థసారధి నగర్‌కు చెం దిన సాలమ్మ అనే వృద్ధురాలు వారి వీధిలో కేతిరెడ్డి రోడ్డు వేయలేదని సేవ్ ధర్మ వరం కార్యక్రమంలో చిలకం మధుసూదన రెడ్డి దృష్టికి తెచ్చినందుకు వైసీపీ నాయకులు పెన్షన్ తీసేయడంతో తనకు పెన్షన్ వచ్చేదాకా ప్రతినెలా జనసేన పార్టీ తరపున నేనే పెన్షన్ ఇస్తానని ఈ నెల పెన్షన్ డబ్బులు రూ.3 వేలు అందజేశారు. వృద్ధురాలు చిలకం మధుసూదన రెడ్డితో మాట్లా డుతూ పెన్షన్ ఎక్కించండి అని వాలంటీర్ ను అడిగితే భర్త చనిపోయిన డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలంటూ వాలంటీర్ చెప్పారని, దీంతో భర్త చనిపోయిన 50 సంవత్సరాల తర్వాత డెత్ సర్టిఫికెట్ నేను ఎక్కడి నుంచి తేవాలని అలాగే మీటర్ ప్రాబ్లెమ్ ఉందనడంతో మీటర్ సంబంధించిన సమస్యను ధర్మవరం ఏఈఓ మీటర్ వీళ్లది కాదని క్లీన్ చీట్ ఇచ్చిన పెన్షన్ ఇవ్వలేదని వాపోయింది. దీంతో తప్పకుండా నెల నెలా నీకు పెన్షన్ వచ్చేవరకు నేనే ఇస్తానని చిలకం మధుసూదన రెడ్డి వృద్ధురాలకు హామీ ఇచ్చారు.

## పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధి శూన్యం : రామా శ్రీనివాస్




**రాజంపేట (జనస్వరం) :** నియోజకవర్గంలోని సుండుపల్లి మండలంలో జన సేన పార్టీ సీనియర్ నాయకులు రామా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం పాద యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాదయాత్ర పెద్దబలిజ పల్లి నుండి సుండుపల్లి తాసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్లమెంటు ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి ముకరం చాంద్ తది తరులు పాల్గొన్నారు. రాజంపేట నియోజకవర్గం వైసీపీ పాలనలో పూర్తిగా అభి వృద్ధికి దూరమైందని విమర్శించారు. అన్నమయ్య డ్యాం, పింఛ ప్రాజెక్టులు తెగి పోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. సుండుపల్లి మండలంలో సిమెం ట్ రోడ్డు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే సమస్యలు పరిష్కారం అవుతా యని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి నందలూరు మండల మాజీ జడ్పీ టీసీ శివరామరాజు, దళిత నాయకులు పల్లం నాగేంద్ర, ఎమ్మార్పీఎస్ నాయ కులు మహదేవ తదితరులు సంఘీభావం తెలిపారు. సుండుపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సర్వే రక్షిత కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి, మండల అధ్యక్షుడు ఓబులేసు, వంటేరు రాజా, మచ్చ లక్ష్మీనారాయణ, మడితాడు సలీం పాల్గొన్నారు.

# వైసీపీ శోభా శవ యాత్ర తప్పదు : పోతిన మహేష్

**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు మరియు పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్, వైసీపీ నాయకుల ల్యాండ్ సాండ్ మైన్ మాఫియా లెక్కలు తెల్చేస్తారని భయంతోనే వారాహి యాత్రకు అడుగడుగునా అడ్డుపడుతున్నారని, కచ్చితంగా పవన్ కళ్యాణ్ వైసీపీ నాయకుల లెక్కలు తేలుస్తారని, ఆధారాలతో వైసీపీ అక్రమాలు ప్రజా కోర్టులో బయట పెడతారని అందుకే సీఎం జగన్ భయపడుతున్నారని, పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకుల పాచిపోయిన మాటలు మాట్లాడుతున్నారని, పవన్ కళ్యాణ్‌పై పదేపదే ప్యాకేజ్ అనే మాట మాట్లాడుతున్నారని దమ్ముంటే మాతో చర్చకు రండి 2019 ముందు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆస్తులు ఎంత 2019 తర్వాత జగన్మోహన్ రెడ్డి ఆస్తులు ఎంత. జగన్ అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తామని, ఎవరు దోచుకున్నారో దాచుకున్నారో తెలిసిపోతుందని దమ్ముంటే మా బహిరంగ సవాల్ స్వీకరించాలని, వైసీపీ శోభాయాత్ర ముగిసిందని .. ఇక శవ




యాత్రేమిగిలిందని, ఋషికొండ పాకిస్థాన్‌లో ఉందా? పాస్పోర్ట్, వీసా కావాలా? అని, ఋషికొండలో అక్రమ నిర్మాణాలనని అందుకే జగన్ ఎవరినీ అనుమతించడం లేదని, ఋషికొండ పై చర్చకు వైసిపికి నాయకులు రావాలని, జగన్ ఆస్తులపై చర్చలకు పిలుస్తున్నామని, మద్యంలో కొట్టేసిన 30 వేల కోట్లతో వ్యక్తిగత ఆస్తులు పెంచుకున్నారని, 2019లో జగన్ ఆస్తుల ఎంత? ఇప్పుడు ఎంతో తెలుసా? చర్చకు రావాలని, జనసేన కాదు.. వొచ్చే ఎన్నికల్లో వైసీపీ ఉండదని, ఉత్తరాంధ్ర నాయకుడు బొత్స సత్యనారాయణ ఉగాది తర్వాత గుండు కొట్టించుకోవడానికి సిద్ధంగా ఉండాలని, బ్లెడ్ ఖర్చులు, గుండు గీయించుకొనే డబ్బులు మేమే పెట్టుకొంటామని, హలో ఏపీ.. బైబై వైసీపీ నినాదం జనం గుండెల్లోకి వెళ్ళిందని, పేదవాడికి సెంట్ భూమిలో ఇల్లు.. జగన్‌కి ప్రజా ధనంతో 20 చోట్ల వందల ఎకరాల్లో ప్యాలెస్‌ల ? అని, వైజాగ్ లో విజయ సాయి రెడ్డి దోపిడీలో జగన్‌కి వాటా ఉందని, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి 25వేల కోట్లు తెచ్చింది నిజం కాదా? అని అమర్నాద్ చర్చకి రావాలని జనసైనికులతో కలిసి ఋషికొండ సందర్శనకి అమర్‌నాద్ రాగలరాని, వైసీపీ ప్యాకెజ్‌లు తీసుకొని కొంతమంది ఎనలిస్ట్‌లు ఊగిపోతున్నారని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని, పవన్ కళ్యాణ్‌ని ఏరా అంటావారా వెల్లంపల్లి వెదవ, గుడిలో లింగాన్ని దోచే దేవాలయాల దొంగ నువ్వు పవన్ కళ్యణ్‌ని ఏకవచనంతో మాట్లాడితే తాట తీస్తామని, ఇదే నీ చివరి ఎన్నికలని నీ రాజకీయ భవిష్యత్తును భూస్థాపితం చేస్తానని, రెండు రోజుల్లో వెల్లంపల్లి అక్రమాల చిట్టా విప్పుతామని, రోజా జబర్దస్త్‌కి ఎక్కువ రాజకీయానికి తక్కువ అని జబర్దస్త్ చేసుకొంటూ బెంజ్ కార్లో రోజా తిరిగితే బాగుంటుంది.. రోజాకి ఇవే చివరి ఎన్నికలని ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## వెంకటాచలం చెరువు అక్రమ మట్టి తవ్వకాల్ని అరికట్టాలి



**నెల్లూరు (జనస్వరం) :** వెంకటాచలం చెరువు అక్రమ మట్టి తవ్వకాల్ని అరికట్టాలంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా జనసేన పార్టీ వీర మహిళా కన్వీనర్ కోలా విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడు బద్దిపూడి ఆధ్వర్యంలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సహజ వనరులన్నీ పెత్తందారులకు విల్లు రాయిచ్చినట్లుగా ఉంది.. జిల్లాలో ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమ రవాణా పేట్రేగి పోయింది. నిబంధనలకు నీళ్లు వదిలి అధికారుల నిర్లక్ష్యంతో కోట్ల రూపాయల సహజ సంపద పెత్తందారులు సొంతమవుతుంది. సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం చెరువు లో బంగారం మించి మట్టి వ్యాపారం జరుగుతుంది. బంక కోసం అనుమతులు తెచ్చుకున్న గుత్తేదారులు కొంత జగనన్న కాలనీకి అని చెప్పుకున్నా వారు తవ్విన దానికి తరలిస్తున్న దానికి పొంతనే లేదు. ఏ ప్రాంతానికి సంబంధించిన ఏరియాలో ఆ ఏరియాలో మట్టి ఉండగా వెంకటాచలం చెరువు వద్ద దాదాపుగా కిలోమీటర్ల మేర 10 అడుగులు పైబడి తవ్వి నియోజకవర్గం దాటి అనేక ట్రక్కులు పోతున్నాయి. స్థానిక నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మట్టిని తవ్వి నేలనూ చదును చేసుకోవడానికి ఉపయోగిస్తున్నారని, లక్షల విలువ చేసే సంపద ఉచితంగా తీసుకొని పోవడం నేరము. ఒక 15 నుంచి 20 నిమిషాల అక్కడ వేచి ఉంటే దాదాపుగా 20 నుంచి 30 ట్రక్కులు లోడింగ్ అన్లోడింగ్ జరుగుతూ ఉన్నాయి. అధికారులు కూడా ఈ పెత్తందారుల అడుగులకు మడుగులు అక్రమ రవాణాన్ని చూసి చూడనట్లే పోతున్నారని పిస్తుంది. ప్రభుత్వ అధికారులకు అందరికీ కూడా ఇంపార్టెంట్ నోట్ 2024లో ప్రభుత్వం మారబోతుంది మీరందరూ జవాబు చెప్పవలసి వస్తుంది. రెవెన్యూ సిబ్బంది గాని మైనింగ్ డిపార్ట్మెంట్ గాని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కానీ గతంలో మా నాయకులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చూసి చూడనట్లు ఊరుకోవటం వలన అక్రమ రవాణా పేట్రేకిపోయింది. ఈ తవ్విన తవ్విన గుంతలకు మీరు రేపు రానున్న రోజుల్లో కచ్చితంగా వీటికి లెక్క చెప్పాల్సి వస్తుంది. పేద మధ్య తరగతిలో వారు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే వైసిపి నాయకులు వారి కింద పెత్తందారులు మాత్రం అక్రమంగా దోచుకుంటూ లక్షల్లో మునిగిపోతున్నారు. అక్రమ తవ్వకాల వల్ల రేపేదైనా ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నష్టపోయ ప్రజల క్షేమం మరిచి ప్రవర్తిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి సహవాస సహజ సంపదలను కాపాడవలసింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, వీర మహిళ కన్వీనర్ కోల విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్ బద్దిపూడి, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, సుమంత్, చిన్నరాజా, ప్రసన్న, కేశవ, ఖలీల్, వర్షన్, తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిని విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదు




**ఎమ్మిగనూర్ (జనస్వరం) :** మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి అధ్యక్షులు రాహుల్ సాగర్ అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ సాగర్, మాట్లా డుతూ వాల్తేరు వీరయ్య రెండు వందల రోజు ఫంక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి వాస్తవ పరిస్థితుల గురించి మాట్లాడితే వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడడం సమంజసం కాదని ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజా సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కారం గురించి మాట్లాడాల్సింది పోయి చిరం జీవిపైనా మెగా ఫ్యామిలీపై మాట్లాడడం సరి కాదన్నారు. వైసీపీ నాయకులు వాళ్ల వ్యవహార శైలిని మార్చుకొని ప్రజా సమస్యల పరిష్కారంపైనా మరి ముఖ్యంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం లాంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు.

## గ్రావెల్ మాఫియాను అరికట్టాలి : బొబ్బేపల్లి సురేష్ నాయుడు

**సర్వేపల్లి (జనస్వరం) :** నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అండదండలతో పెట్రేగిపోతున్న గ్రావెల్ మాఫియా కారణంగా ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు. గ్రావెల్ మాఫియాను అరికట్టేది ఎవరు ప్రభుత్వ అధికారులా, గనుల శాఖ లేదా, రెవెన్యూ శాఖనా ఎవరు కూడా పూర్తిస్థాయిలో అరికట్టాలన్న ఆలోచన కూడా చేయలేకపోవడం బాధాకరం. అదే విధంగా ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని చూసి భయపడుతున్నారా, లేదంటే ప్రజలు ప్రాణా



లతో చెలగాటమాడుతున్నారా, లేదంటే సహజ వనరులని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై లేదా, ఇరిగేషన్ సిబ్బంది కావచ్చు, వీళ్ళందరూ కూడా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. అంటే దీనికి కారణం. గ్రావెల్ మాఫియా పై ఉక్కు పాదం మోపలేరా. ఆదివారం ఆరవ తారీకు సాయంత్రం 6 గంటలపైన వెంకటాచలంలోని కనుపూరు చెరువులో కొంతకాలంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతూ టిప్పర్లు హైవే మీదకు దూసుకుని వస్తూ దుమ్ముదులితో కనీసం హైవే మీద రోడ్డు కూడా కనిపించని విధంగా టిప్పర్లు వేగంగా రావడం ఆ దుమ్ముతో రోడ్డు కనపడక ఏదైతే ఎస్బిఐ బ్యాంక్ యాజమాన్యం తిరుపతి నుంచి కావలికి వెళ్లే టెంపో టిప్పర్ తగిలి ఒకరి ప్రాణాన్ని బలిగొనడం. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడం దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు. గనుల శాఖనా లేక మంత్రి లేక ప్రభుత్వ అధికారులా ఎవరు అన్నది ప్రజలకు చెప్పండి. గ్రావెల్ తవ్వకాలను ప్రోత్సహిస్తున్న వీళ్ళందరూ ఎవరు బాధ్యత వహిస్తారు. ఇకనైనా కళ్ళు తెరవండి గ్రావెల్ మాఫియా పై ఉక్కు పాదం మోపండి. మీరు గ్రావిల్ మాఫియాని అరికట్టకుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో మేము పోరాటం చేసేందుకు వెనకాడమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పినిశెట్టి మల్లి కార్జున్, శ్రీహరి, ఖాజా, రహీం పాల్గొన్నారు.

# మరణించిన బాలుడి కుటుంబానికి నష్టపరిహారం అందించాలి



**నెల్లూరు (జనస్వరం) :** విద్యుత్ మీటర్లపై డోర్ వేయకుండా అజాగ్రత్తగా ఉండటం వల్ల అల్లీపురం, టిడ్కో ఇళ్ల వద్ద మరణించిన బాలుడు కుటుంబ సభ్యులను జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ పరామర్శించారు. ఇల్లు ఇచ్చిన తర్వాత ఏ నాయకుడు కూడా మమ్మల్ని కనీసం చూడడానికైనా రాలేదంటూ తమ సమస్యలు స్థానికులు వివరించారు. నగర అభివృద్ధిలో భాగంగా 20 సంవత్సరాలుగా నగరంలో ఉన్న వారిని ఖాళీ చేయించి ఈ ప్రాంతంలో చేర్పించారు కానీ వారి బాగుగులు చూడటంలో నగర ఎమ్మెల్యే విఫలమయ్యారు. సంవత్సరం గడిచినా కూడా నరకయాతన అనుభవిస్తున్నా వారిని పట్టించుకునే దిక్కే లేరు. కరెంట్ వైరు ఓపెన్ కనెక్షన్ మీటర్ వైరింగ్ అజాగ్రత్తగా ఉండటం. మీటర్ల డోర్ వేయకపోవడం వలన ఒక ప్రాణం నష్టం జరిగింది. దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి. బాధితులకు నష్ట పరిహారం అందజేయాలి. పూర్తి పనులు జరగడం జరగకపోవడం వలన డ్రైనేజీ నిండినప్పుడల్లా బయటకి వెళ్లే దారి లేక ఇళ్లలో బాత్రూంలో నుంచి బయటకు వచ్చి వారానికి ఒకసారి ఇంటినిండా మురుగు బయటకు వచ్చి ఇల్లంతా క్లీన్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. గోడలన్నీ ఎర్త్ అవుతున్నాయి, వానపడితే కరెంట్ షాక్ కొట్టే పరిస్థితి, చినుకు పడితే బాల్కనీ నిండిపోయి ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. చెత్త చెదారం బయటికి వేసే పరిస్థితి లేదు, ఇంటి చుట్టూ చెత్త, చెదారం, దుర్వాసన, దోమలు, పాములు, విష జ్వరాలు ఇబ్బంది పడుతున్నారు. ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ కి వెళ్లాలన్నా రోడ్డు, రవాణక సౌకర్యం లేదు, ఇళ్ళ నుంచి వచ్చే మరుగు గుంట క్లీన్ చేయకపోవడం వల్ల మరుగు బయటకు వెళ్లే దారి లేక దాని నుంచి వచ్చే దుర్గంధానికి తిండి కూడ తినలేకుండున్నారు. సాయంత్రం దాటితే బయటినుంచి ఇక్కడికి రావాలన్నా, ఇక్కడి నుంచి బయటికి పోవాలన్నా మహిళలు చిన్నపిల్లలు భయాందోలనలకు గురి అవుతున్నారు. చుట్టూ చీకటి, అల్లరి మూకలు ఆగడాలు, తాగి, అసాంఘిక కార్యక్రమాలకు నెలవగా ఈ ప్రాంతం తయారైంది. ఇల్లు ఇచ్చారా అంతటితో వదిలించుకున్నా? అనిపిస్తుంది. ఇక్కడ ఉన్న దాదాపు 30 కుటుంబాల ఇళ్లకు మౌలిక వసతులు కల్పనకు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని మెరుగుపరచే వరకు కూడా జనసేన పార్టీ తరపున అండగా నిలబడతామన్నారు. ఓట్లు వేసి గెలిపించిన నగర ఓటర్లును నిర్లక్ష్యం చేయటం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, ఖలీల్, కేశవ, వర తదితరులు పాల్గొన్నారు.

## హంసలదీవిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**అవనిగడ్డ (జనస్వరం) :** సున్నా వడ్డీ పథకం 4వ విడత జిల్లా స్థాయి కార్యక్రమంను ప్రారంభించడానికి అవనిగడ్డకు వచ్చిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన అభ్యుదయ శాఖ మంత్రి ఆర్కె రోజాకు హంసలదీవిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సీఎం జగన్‌ను అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులు విడుదల చేయించడానికి ప్రయత్నం చేయాలని, అవనిగడ్డ నుండి కోడూరు రోడ్డు పూర్తిగా పాడైపోయిన కారణంగా 7 ఏళ్ళ నుండి ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు భయపడుతున్నారని, త్వరలో ఈరోడ్డు బాగుచేయించాలని జనసేన తరపున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు, అవనిగడ్డ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు అళ్ళమళ్ళ చందు బాబు, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి అన్నపరెడ్డి ఏసు బాబు పాల్గొన్నారు.

## సర్పంచుల నిధులు వెంటనే విడుదల చేయాలి



**నూజివీడు (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో బీజేపీ చేపట్టిన నిరసనకి మద్దతుగా ఏలూరు కలెక్టరేట్ వద్ద జనసేన బీజేపీ అధ్వర్యంలో జరిగిన సర్పంచుల నిధు లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ ని కలిసి వినతపత్రం అందజేశారు. ఈ కార్య క్రమంలో ఏలూరు ఇంచార్జి రెడ్డి అప్పాల నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మీ, ఉంగుటూరు ఇంచార్జి ధర్మ రాజు తో కలిసి నూజివీడు నియోజకవర్గ నాయ కులు బర్మా ఫణి బాబు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం నాగబాబు, ముసునూరు మండల నాయకులు సత్యనారాయణ, నందీశ్వర్, విజయ్, అనిల్, గిరి, టౌన్ నాయకులు ముత్యాల కామేష్, ఏనుగుల చక్రి, గొల్లపల్లి శ్రీకాంత్, నూజివీడు మండల నాయకులు ఇంటురి చంటి, తొమ్మండ్రు అశోక్ పాల్గొని బీజేపీ ధర్నా కి మద్దతు తెలిపారు.

## మెగాస్టార్ చిరంజీవిని విమర్శించే స్థాయి వైసీపీ మంత్రులకు లేదు



**ఆత్మకూరు (జనస్వరం) :** మెగా స్టార్ చిరంజీవిని విమర్శించే స్థాయి ఏ పాలేరు వైసిపి మాజీ మంత్రులకు లేదని ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, అనంత సాగరం మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ వాల్తేరు వీరయ్య సినిమా 200 రోజులు వేడుకలో చిరంజీవి రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెూదాపై, పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని, పేదలకు ఆకలి నింపాలని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా సినిమా పరుసు మీద రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును భారతదేశ పౌరుడిగా చెప్పారు. అదే అదునుగా చూసుకున్న వైసీపీ మాజీ మంత్రులు మంత్రులు చిరంజీవి మీద ఎదురుదాడి చేస్తున్నారని, చిత్ర పరిశ్రమంలో ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న చిరంజీవి మీద రాద్ధాంతం చేయడం తగదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను గాలిలోకి వదిలేసిన ఈ వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలను సీఎంకి 2024లో రాష్ట్ర ప్రజలు ప్రజలు తగిన పాఠం చెప్తారన్నారు. మెగాస్టార్ చిరంజీవి అన్నయ్యని విమర్శించే స్థాయి ఏ ఒక్క పాలేరు మంత్రులకు లేదని, అది ఎలాంటి వారైనా సరే ఎవడిని వదిలే ప్రసక్తే లేదని, మీరు మంత్రులు ఏంట్రా ఆయన కాలిగోటికి కూడా పనికిరారు ఖబర్దార్ వైసిపి చిరంజీవి మాట్లాడిన దాంట్లో తప్పేముంది మంత్రులుగా ఎప్పుడైనా ప్రజల గురించి ప్రజల సమస్యల గురించి మాట్లాడారా మీరు అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరమైనా రాష్ట్రానికి ఏమి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా చేశారు. అదేవిధంగా చిరంజీవి జోలికి వస్తే జనసేన పార్టీ నాయకులు, మెగా అభిమానులు మీ తాట తీస్తామని హెచ్చరించారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వైసీపీ ప్రభుత్వం



**పత్తికొండ (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ బైపాస్‌లో మోడల్ స్కూల్ నందు టీచర్లను నియమించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సిజి రాజశేఖర్ ధర్నా చేశారు. సిజి రాజశేఖర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి ఏపీ మోడల్ స్కూల్ నందు సరైన టీచర్స్ లేక విద్యార్థులు జీవితాలు సర్వ నాశనం అవుతున్న పట్టించుకోని ఈ వైసీపీ ప్రభుత్వం, నాడు నేడు కింద స్కూల్లో ఇలాంటి సమస్యలు లేవు ప్రతి స్కూలు అభివృద్ధి చేశామని చెప్పుకోవడానికి ఈ ప్రభుత్వానికి సిగ్గుండాలని అన్నారు. ఈ ప్రభుత్వానికి రంగులపై ఉన్న శ్రద్ధ విద్యార్థులకు సరైన విద్య అందించే టీచర్స్ ను నియమించాలని బుద్ధి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. సీఎంకు విద్యార్థులంటే ఎంత చిత్తశుద్ధి ఉంది అనేది ఈ స్కూల్లో ఉండే టీచర్లను బట్టి అర్థమవుతుంది. జగన్మోహన్ రెడ్డి మీరు ఇవ్వవలసింది అమ్మఒడి కాదు పిల్లలకు సరైన విద్య అందించే మంచి ఉపాధ్యాయులు ఇవ్వాలన్నారు. ఈ చేతకాని సీఎం పిల్లలకు మావయ్య అని చెప్పించుకోవడానికి సరిపోతాడు అంతే గాని పిల్లలకి నాణ్యమైన విద్య అందించాలని చిత్తశుద్ధి జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. ఈ ప్రభుత్వ పరిపాలనలో పేరుకు మాత్రమే ప్రభుత్వం కాని చేసింది ఏమీ లేదు ఈ ప్రభుత్వంలో టీచర్స్‌ని నియమించాలన్న ఇంకిత జ్ఞానం లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. అలాగే ఈ ధర్నా విరమించడానికి ప్రధాన కారణం పత్తికొండ ఎంఈఓ మస్తాన్ వలి ఈ స్కూళ్లకు ఒక నెల రోజుల లోపల టీచర్స్ TGT MATHS, PGT MATHS, PGT BOTANY, PGT ZOOLOGY, COMPUTER TEACHER, Office staff, Junior assistant, Data entry operator అందరిని నియమిస్తామని మీరు ధర్నా విరమించుకోవాలని హామీ ఇవ్వడంతో ధర్నా తాత్కాలికంగా విరమించుకుంటున్నాం. మరో నెల రోజుల లోపల ఈ స్కూల్ నందు టీచర్ నియమించకుంటే కలెక్టరు ఆఫీస్ను ముట్టడిస్తాం అలాగే డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసును ముట్టడిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అభిరామ్, వడ్డే వీరేష్, రమేష్, గద్దల రాజు, చిరంజీవి, నాగేశ్వరరావు, హరి రాముడు, ఈశ్వరయ్య, వెంకట్రాముడు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కాలువ లేనందున ఇబ్బంది పడుతున్న గృహస్తులకు బాసటగా నిలబడి పోరాటం చేస్తున్న జనసేన



**పార్వతీపురం (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు గర్భాన. సత్తిబాబు, కూరంగి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మురికి కాలువ సమస్యపై పాలకొండ మండలం వడమ కాలనీలో చెరువుకు అనుకొని తూర్పు భాగంలో ఉన్న 7వ వార్డులో బలివాడ.సాయి ఇంటి దగ్గర నుండి నివసిస్తున్న గృహస్థుల ఇండ్ల నుండి వచ్చే మురికి నీరు, వర్షం నీరు, డ్రైనేజ్ వాటర్ పోయేందుకు "కాలువ" లేని కారణంగా అక్కడ మురికి నీరు నిలవగా ఉండిపోవడంతో ఆ వీధిలో, ఉన్న ప్రజలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, ఇలా రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. దోమల సమస్య కూడా తీవ్రంగా ఉండటంతో ప్రజలకు అనారోగ్య పరిస్థితులు ఎక్కువ అవుతున్నాయి. ఇక్కడ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, స్థానిక ప్రజలతో మున్సిపల్ కమిషనర్ వారికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వారు పరిశీలించి తగు చర్యలు వెంటనే తీసుకోవాలని సత్తిబాబు కోరారు. వెంటనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వారాడ గజేంద్ర నాయుడు, ద్వారపుడి ప్రసాద్, మిడితాన ప్రసాద్, వందాన సాయి, గర్భాపు నరేంద్ర, డొంపాక, సాయి, మాదాసు సంతోష్, సుబ్బు, మామిడి గజేంద్ర, బి.భవాని, గెంబలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతోనే పంట నష్టం



**చిత్తూరు (జనస్వరం) :** పాలసముద్రం మండలం., పాలసముద్రం గ్రామ పంచాయతీ, రాచపాలెం గ్రామంలో దగ్ధం అయిన శేఖర్ రాజు చెరుకు తోటను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్లే పంట నష్టం జరిగిందన్నారు. అనేక మార్లు అనగా గత మూడు నెలలుగా రైతు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించని విద్యుత్ శాఖ అధికారులు. దీనిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకి నష్టం జరగకూడదని, అదే జనసేన పార్టీ డిమాండ్ అని అన్నారు. రైతుకు నష్టపరహారం అందించే విధంగా సంబంధిత శాఖ అధికారులు చొరవ, చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ ఎత్తును పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భాను చంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు వాసు నాయుడు, రాఘవ, రేణు ప్రసాద్, ప్రవీణ్, జనసైనికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతులు లేవు : పంతం నానాజీ

**కాకినాడ రూరల్ (జనస్వరం) :** రూరల్ నియోజకవర్గంలోని కరప మండలం అరట్లకట్ట గ్రామంలో గ్రామ అధ్యక్షులు బత్తుల సతీష్ ఆధ్వర్యంలో రెండవ రోజు జనం కోసం పవన్ – పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ఇంటింటికి పాదయాత్ర చేస్తూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ గ్రామంలో పర్యటన చేస్తున్న నానాజీకి ప్రజలు వారి సమస్యలను విన్నవించుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో మంచినీటి కొరత మరియు రోడ్ల నిర్మాణం కూడా చేపట్టలేదు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. స్మశాన వాటికలో మౌలిక వసతులు లేవు. షెడ్ నిర్మాణం చేయవలసి ఉంది. బ్యాంకింగ్ కెనాల్ మీద ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక సుమారు 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. కాకినాడ ప్రజలకు ఈ గ్రామం నుండి వాటర్ సప్లై జరుగుతున్న కాని అరట్లకట్ల గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రోడ్లు సరిగా లేవు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కరప మండల నాయకులు, రూరల్ మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# పోలవరంపై మాట తప్పి మడమ తిప్పిన జగన్

(మొదటిపేజీ తరువాయి)

చేయలేని ముఖ్యమంత్రి ఇప్పుడు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విషయంలో చేతులు ఎత్తేశారు. ఇది వైసీపీ చేస్తున్న మహా మోసం.

**క్విట్ జగన్.. బలమైన నినాదం కావాలి**

ఆగస్టు 9వ తేదీ 1942లో అప్పటి బ్రిటిష్ పాలకులు వ్యతిరేకంగా వచ్చిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని జనసైనికులు అందిపుచ్చుకోవాలి. రేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'క్విట్ జగన్ కార్యక్రమాన్ని వాడవాడలా నిర్వహిద్దాం. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ సాధించకపోతే ఆంధ్ర ప్రదేశ్ అనేది కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది. క్విజ్ జగన్ నినాదం కచ్చితంగా అన్ని వర్గాలకు అర్ధమయ్యేలా రాష్ట్రాన్ని రక్షించుకునేలా ప్రజలను సమాయత్తం చేద్దాం. జనసైనికులు క్విట్ జగన్ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో జరిపి, వైసీపీ వైఫల్యాలను ప్రజలకు అర్ధమయ్యేలా చెబుదాం. వైసీపీ ప్రభుత్వంలో సమస్యలకు కొదవలేదు. ప్రజల తరఫున అత్యంత నిజాయితీగా పోరాడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది జనసేన పార్టీ మాత్రమే. దానిని జనం కూడా నమ్ముతున్నారు. ఎక్కడ సమస్య ఉన్నా జనసైనికులు వస్తారని భావిస్తున్నారు. ఇది అత్యంత నిజాయితీ కలిగిన నాయకుడి సారథ్యంలో నడుస్తున్న జన సైనికుల సమూహ బలం. దీన్ని ఇలాగే కొనసాగిద్దాం. ప్రజల తరఫున బలమైన పోరాటాలు చేద్దాం.

**దొరికిందల్లా దోచుకొంటున్న వైసీపీ**

ఎవరికి దొరికినట్టు వారు దోచుకోవడమే వైసీపీ ప్రభుత్వంలో జరుగుతోంది. అవినీతికి కేరాఫ్‌గా రాష్ట్రాన్ని వైసీపీ నాయకులు మార్చేశారు. ప్రతి చిన్న విషయం దగ్గర నుంచి, భారీ స్థాయి స్కాముల వరకు వైసీపీ నాయకులు బహిరంగంగా చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్లు నాణ్యంగా లేవని, విద్యుత్‌లో వోల్టేజీ వస్తోంది అనే సమస్యను ప్రజలు, నాయకులు చెప్పారు. వైసీపీ హయాంలో కేవలం ట్రాన్స్ఫార్మర్ల కొనుగోలు మీదే రూ.22 వేల కోట్ల అవినీతి జరిగింది. 20 సంవత్సరాలుగా సరిపడా కొనుగోలు చేసే బాధ్యతను వైసీపీ ముఖ్య నేత బినామీ కంపెనీకి కట్టబెట్టి, భారీగా అవినీతికి పాల్పడ్డారు. ఇక్కడ అక్కడ అని లేదు వైసీపీ ప్రభుత్వంలో ప్రతి అంశం అవినీతితో ముడిపడి ఉంది. సామాన్యులు మధ్యతరగతివారు వైసీపీ ప్రభుత్వ అవినీతి దెబ్బతో నలిగిపోతున్నారు. ఎవరితో చెప్పుకోవాలో కూడా తెలియని దౌర్భాగ్య పరిస్థితులు ఉన్నాయి. **ఎన్నికల్లో వైసీపీ దుష్ట పన్నగాలు ఉంటాయి.**

వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారం దక్కించుకోవడానికి దుష్ట పన్నాగాలు పన్నుతుంది. పవన్ కళ్యాణ్ ఇటీవల చెప్పినట్లు ఎన్నికల్లో చాలా గొడవలు జరుగుతాయి. వైసీపీకి క్షేత్రస్థాయి పరిస్థితి క్రమంగా అర్ధమవుతుంది. ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను వారి బల ప్రదర్శనతో అడ్డు కోవాలని చూస్తారు. దీనిని జనసైనికులు సంఘటితంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే వైసీపీ పెద్దలు చాలామంది ఎమ్మెల్యేలకు ఎన్నికలు మేం చేస్తాం మీరు సైలెంట్‌గా ఉండండి.. అని చెప్పే స్థాయికి వెళ్లారంటే వచ్చే ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు ఉంటాయో అర్ధం చేసుకోండి. ఇప్పటికే ఓటర్ల జాబితాలో అవకతవకలకు తెర లేపిన వైసీపీ తీరును అడ్డుకుందాం. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం బలంగా పోరాడుదాం పని చేద్దాం.. సోషల్ మీడియాను బలంగా పార్టీ ఉన్నతి కోసం బలంగా ఉపయోగించండి. మనలో ఉన్న చిన్న మనస్పర్ధలు సైతం, ఇతర పార్టీలకు ఆయుధం కాకూడదు. అంతా ఒక కుటుంబంలో ముందుకు వెళ్లి మరింత మందిని మన కుటుంబంలో సభ్యులుగా చేసేలా పనిచేయండి. కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలు ఇలా అందరినీ కలుపుకొని వారి సమస్యల మీద నిత్యం గళం ఎత్తుతూ ముందుకు వెళ్తాం. గుంటూరు నగరంలో పార్టీకి చక్కని క్యాడర్ ఉంది. ప్రజల మద్దతు ఉంది. త్వరలోనే గుంటూరు జిల్లాలోని వారాహి విజయ యాత్రను మొదలు పెట్టుకుందాం. పొత్తుల విషయం అధినేత చూసుకుంటారు. అందరికి ఆమోదయోగ్యంగా అందరి సలహాలను తీసుకొని మాత్రమే పొత్తులు ఉంటాయి. ముస్లిం మైనారిటీలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ జనసేన. వారికి ఎలాంటి కష్టం వచ్చినా ముందుండి వారికి సాయం అందిస్తాం.

**బూత్ కమిటీలు కీలకం**

వచ్చే ఎన్నికల్లో బూత్ స్థాయి కమిటీలు చాలా కీలకం. బలంగా పనిచేసే నాయకులు కార్యకర్తలు బూత్ స్థాయి నాయకులుగా పనిచేయాలి. ప్రజా స్వామ్యంలో అందరికీ ఒక రకమైన చట్టాలు, నిబంధనలు ఉంటాయి. రాష్ట్రంలో మాత్రం అధికార పార్టీకి ఒక రకమైన చట్టం ఉంటే మిగిలిన వారికి మరో రకమైన చట్టం నడుస్తోంది. ప్రభుత్వ పాలన అనేది ఒక నిరంతర ప్రక్రియ. దానిని సాగే ప్రవాహంలో ముందుకు నడపాలి తప్పితే అనవసరమైన అడ్డు పుల్లలు వేయకూడదు. రాబోయే రోజులు మరింత కీలకమైనవి. ఒత్తిడితోపాటు అధికార పార్టీ నాయకుల బెదిరింపులు, ప్రలోభాలు కూడా ఉంటాయి. ఎన్నో రకాలైన పుకార్లు, ప్రచారాలు అధికమవుతాయి. వీటిని బలంగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత జన సైనికులు, వీర మహిళల మీద ఉంది. మనం నమ్మిన నాయకుడు ప్రజల క్షేమం, వారి ఉన్నతిని బలంగా ఆలోచించేవాడు నాయకుడు. దానిని ప్రతి ఒక్కరూ నమ్మి పార్టీ కోసం: నిరంతరం పని చేస్తూ, పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్తారని భావిస్తున్నాను" అన్నారు. పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు సరెళ్ళ సురేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్, జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు వడ్రాణమ్ మార్కండేయబాబు, బేతపూడి విజయశేఖర్, నయుబ్ కమల్, బండారు రవికాంత్, ఆళ్ళ హరి, పద్మావతి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు నగరంలో రేషన్ బియ్యం పంపిణీ విధానం పరిశీలన**

సమావేశానికి ముందు గుంటూరులో రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని మనోహర్ పరిశీలించారు. రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న తీరుపై ఆరా తీశారు. వాహన నిర్వహణకు ఎంత మేర ఖర్చు అవుతుంది..? వాహన నిర్వాహకుల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా రూ.21 వేలు వస్తోందని, దానిలో రూ.3 వేలు ఈఎంఐకు పోతోందని వాహనదారుడు చెప్పారు. మళ్లీ ఏడాదికి ఒకసారి వాహన బీమా ప్రీమియం కింద రూ.19 వేలు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. 15 రోజులు పని చేస్తే, కనీసం కూలి కిట్టుబాటు కావడం లేదని చెప్పారు. బియ్యంతో పాటు వాహనాల్లో ఏం ఇస్తున్నారో చూశారు, బియ్యం మాత్రమే ఎక్కువమంది అడుగుతున్నారని మనోహర్‌కి వాహనదారుడు తెలిపారు.

## రాపాక గ్రామంలో జనసేనలోకి భారీ చేరికలు

**రాజానగరం (జనస్వరం) :** సీతానగరం మండలం, రాపాక గ్రామంలో టిడిపి, వైసిపి, ఇతర వర్గాలకు చెందిన సుమారు 100 మంది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు, సమాజం కోసం ఆయన పడుతున్న తపన అలానే ఇటీవల రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన బత్తుల బలరామకృష్ణ సమర్థవంతమైన నాయకత్వం, ప్రజల కోసం నిలబడుతున్న తీరు, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, ఆయన ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ బత్తుల వెంకటలక్ష్మి జనసేన కండువా వేసి మర్యాద పూర్వకంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయం, మాపై నమ్మకంతో జనసేన పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, ఇకనుండి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి పార్టీ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని, జనసేన కుటుంబంలో జాయిన్ అయ్యిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీలో చేరిన వారిలో మద్దుకూరి అనంతలక్ష్మి, దుప్పాడ చిన్నలక్ష్మి, పగడాల వెంకటలక్ష్మి, చిటికెన అనంతలక్ష్మి, గంగుల పోచమ్మ, చల్లా కుమారి, చల్లా అరుణ, చల్లా మంగ, చల్లా సత్యవతి, చల్లా పోషికుమారి, చల్లా పద్మ, మేడవట్ల పోసిరత్నం, కొరిమసల నాగు, మేడాబత్తుల దుర్గ దేవి, తాటికొండ రత్నం, తానింకి యేసు రత్నం, యవ్వన భద్రం, బి.పాప, సింహాద్రి రామకృష్ణ, తమ్మిరెడ్డి వెంకటరమణ, మేడాబత్తుల లోవరాజు, గవ్వల నాగేశ్వర రావు, చుండ్రు కోటయ్య, చల్లా మధు, మేడాబత్తుల సూరిబాబు, పేపకాయల రామకృష్ణ, తానింకి పోసి, కోమల శంకరం, సిక్కం వీర్రాజులు, జల్లు శేషబాబు, తోట శ్రీను, అంబటి జంగారావు, ఇతరు నేతలు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండల జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## వైసీపీ నాయకులకు కాజేసేందుకు కాదేది అనర్హం

**కోవూరు (జనస్వరం) :** ప్రభుత్వం భూములను కాజేస్తున్నారు అంటూ రాజు పాళెం,హై స్కూల్, సీలింగ్ భూమి వద్ద జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు సుదీర్ బద్దెపూడి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అత్యాశ అనే సాఫ్ట్వేర్ మైండ్లో పెడుతున్నాడు. ఎవరినైనా దోచేసుకోవచ్చు లొంగదీసుకోవచ్చు, దౌర్జన్యం చేయొచ్చు అనే సాఫ్ట్వేర్ మైండ్ లో పెడుతున్నాడు. ప్రసన్నకుమార్ రెడ్డి గారు అభివృద్ధి సాధించలేని.. మీరు ఎమ్మెల్యేగా ఎందుకు కొనసాగటం..? పార్టీలు మారి గెలిచి ప్రజలనుద్దరించేదేమీ లేదు. ఇక మీరు పోటీ చేయకుండా అయితే బాగుంటుందని మా అభిప్రాయం. ప్రభుత్వ స్థలాలు ఖాళీగా దొరికితే వాటిని ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారు వైసిపి నాయకులు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరించడం దాడులు చేయడం జరుగుతుంది. ఎంత మందిని బెదిరిస్తారు ఎంతమందిని కొడతారు. సమాజం మేల్కొంది ఒకరిద్దరినైతే బెదిరించే కొట్టి ఆపగలరు. విడోస్ హోమ్ ఫౌండేషన్ కింద ఏడెకరాల భూమిని సొంతానికి వైసీపీ నాయకులు వాడుకుంటున్నారు. హైస్కూల్ ఎదురుగా గల రెండు ఎకరాల 72 సెంట్లు భూమి లో సీలింగ్ చేసిన 72 సెంట్లలో 40 సెంట్లు భూమిని అమ్మినట్టు చూపి సొమ్ము చేసుకున్నారు. ఈ స్థలంపై ఎమ్మార్వో ఎవరికి బదిలీ చేయలేదని సర్వే చేసి లేక ఇచ్చి ఉన్నారు. ఈ స్థలం ప్రైవేట్ స్థలమా ప్రభుత్వ స్థలమా వైసిపి ప్రభుత్వం నిగ్గు చేర్చాలి. ఒకవేళ ప్రైవేటు స్థలమైతే ఆ భూమిని పూడ్చడానికి రూ.1,90,000 లు13 ఫైనాన్స్ కింద నిధులు పంచాయతీ నిధులు వాడడం జరిగింది. కాబట్టి అది ప్రభుత్వ స్థలం అనుకుంటే ప్రభుత్వ స్థలం అయినప్పుడు వేరొకరికి ఎలా బదిలీ చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో అడుగడుగునా దురాక్రమణ కనబడుతున్నాయి. రాజుపాలెం పరిధిలో టపాతోపు వద్ద, పంచాయతీ పక్కన,చంద్రబాబు నగర్ కాలనీ దగ్గర మూడు గుంటలు ఉండగా చంద్రబాబు నగర్ కాలనీ దగ్గర ఉన్న గుంటని ప్రతి మూడేళ్లకు ఒకసారి పాట పెట్టి ఇవ్వాల్సి ఉండగా, ఒకేసారిగా 15 సంవత్సరాలకెలా లీజుకి ఎలా ఇచ్చారు. మిగిలిన రెండు గుంటల్ని ఎందుకు పూడ్చారు. సుప్రీంకోర్టు జీవో గుంట పోరంబోకులను పూడ్చడానికి వీలు లేదు అది నేరమని తెలిపి ఉన్న పక్షంలో వాటిని ఏ విధంగా మీరు పూడుస్తారు. పూడ్చారు రెండు రోజుల తరువాత వేరే వారి పేరుకు మారుస్తారు, చేతులుమార్చి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకి ఆ రంకణాలు ఇల్లు ఇవ్వడానికి సంవత్సరాల ఆలోచించే ఈ వైసిపి పెత్తందారులు సొమ్ము చేసుకునేందుకు వేగంగా పావులు కదుపుతుంది.. ఈ విషయమై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని, జనసేన పార్టీ తరఫున ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం అవకుండా పోరాడుతామని తెలిపారు. గత ప్రభుత్వాలలో ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తే సరి చేసుకోవడానికి ప్రయత్నించే వారు, ఇక్కడ వైసిపి నాయకులు అండదండలతో విచ్చలవిడితనం తిరిగిపోయి ఎవరైనా ప్రశ్నిస్తే వారి దుర్భాషలడు దాడికి దిగే ప్రయత్నం చేస్తున్నారు. జనసేన పార్టీ తరఫున ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం కాపాడుకుంటా పోరాడుతామని తెలిపారు. గతంలో ప్రభుత్వ అధికారులను గత ప్రభుత్వాలలో ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తే సరి చేసుకోవడానికి ప్రయత్నించేవారు ఇక్కడ వైసిపి నాయకులు అండదండలతో విచ్చలవిడితనం తిరిగిపోయి ఎవరైనా ప్రశ్నిస్తే వారి దుర్భాషలడు దాడికి దిగే ప్రయత్నం చేస్తున్నారు. రాజుపాలెం పరిధిలో 2000 రూపాయలు ఇస్తే ఎవరి పేరు మీదనైనా ఇంటి పన్ను ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. దీన్ని ప్రశ్నించినందుకు విలేకరిపై దురుసుగా ప్రవర్తించటమే కాక స్థానిక నాయకుడు చేత మిమ్మల్ని దండిస్తామని కూడా బెదిరిస్తున్నారు. కోవూరు నియోజకవర్గంలో ఎన్నో పంచాయతీలు ఈ విధంగానే పెత్తందారుల చేతిలో నలిగి పోతున్నాయి. కోవూరు పరిధిలో ఒక కాలీ ప్రభుత్వ స్థలంలో మట్టి తోలినట్లు కనబడితే అది ఎవరో కబ్జా చేస్తున్నారని తేలిగ్గా అర్థమైన ప్రజలకు ఒక గ్రూపుకు ఉన్న శక్తి తెలియడం లేదు. మీ అందరూ సామూహిక ప్రయోజనాల కోసం, పెత్తందారుల అక్రమాలు ఎదిరించేందుకు, ఈసారి పవన్ కళ్యాణ్‌కి జనసేనకి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు. సమాజాన్ని మేల్కొలిపి, వారి హక్కులను తెలుసుకొని జరుగుతున్న దురాక్రమణమై పోరాటం చేసే వరకు ప్రజలను తరఫున నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధీర్ బద్దపూడి కార్యదర్శి, మడపర్తి ప్రశాంత్ గౌడ్ హేమచంద్ర యాదవ్, రఘు, ఖలీల్, షాజహాన్, సాయి, షారు ఖాసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

